


# జనాభా అన్నింటికీ ప్రామాణికం

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మార్చి 11
జనాభ అన్నింటికీ ప్రామాణికం అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2027 జనగణన పై ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 12, మార్చి 2026 | 16 పేజీలు


పాతవెల్లటూరులో ముమ్మరంగా సాగుతున్న మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం పనులు...
45 వేల ఎకరాలకు సాగునీటి భరోసా...
రూ.1,642 కోట్లతో ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు...
23 గ్రామాలకు ప్రత్యక్ష లాభం...
16 మెగావాట్ల పంపుసెట్లు ఏర్పాటు...
198 ఎకరాల భూసేకరణ పూర్తి...
45 వేల ఎకరాలకు సాగునీరు...
పంపిణీకి సిద్ధంగా ఉన్న 2,160 ఇందిరమ్మ ఇళ్లు...
110 ఎకరాల్లో గృహ సముదాయం...
నెరవేరనున్న కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల ప్రజల కల. ..
ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి



# నాడు సంకల్పం.. నేడు సాకారం



**సూర్యాపేట బ్యూరో (ప్రభాతవార్త) :**
నాగార్జునసాగర్ ఎడమ కాల్వ చివరి ఆయకట్టు భూములకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించే మహాత్మాగాంధీ ముక్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులు వేగంగా సాగుతున్నాయి. హుజూర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం పాతవెల్లటూరు సమీపంలో కృష్ణానది తీరంలో నిర్మిస్తున్న పంప్ హౌస్, పైపులైన్ వ్యవస్థ కీలక దశకు చేరుకుంది. రూ.1,642 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు ద్వారా



2 లో..

సుమారు 45 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. మరోవైపు హుజూర్నగర్‌లో 110 ఎకరాల్లో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇళ్ల పనులు కూడా తుదిదశకు చేరుకున్నాయి. త్వరలో జిల్లాకు రానున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ

సామాన్యులకు భారమైన ధరల పెంపు
ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందంటున్న రాజకీయ పక్షాల నాయకులు
పెరిగిన గ్యాస్ కనెక్షన్లు పెంచిన ధరలు
తగ్గించాలని ఆందోళనలకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు



2 లో..

# ధరల పెంపుపై పెదవి విరుపు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**
ధరలు పెరగకుండా నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య ప్రజానీకం మొదలుకొని వివిధ రాజకీయ పక్షాల నాయకులు విమర్శలు చేస్తున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వరుసగా ధరలు పెరుగుతున్నాయి తప్ప తగ్గించిన దాఖలాలు లేవని సామాన్య ప్రజలు, పలు రాజకీయ పక్షాల నాయకులు పెదవి విరుస్తున్నారు. ఒకవైపు కూరగాయల ధరలు మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా గత పది సంవత్సరాలుగా పెరుగుతూ వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. సామాన్య ప్రజానీకం జీవనం పెరిగిన ధరలతో భారంగా మారింది. పాలకులు సామాన్య ప్రజానీకాన్ని పస్తులు ఉండే పరిస్థితులను కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని వారి పరిస్థితి దయనీయంగా తయారైంది. పెరిగిన ధరలు వారి జీవన విధానానికి ఇబ్బందిగా మారింది. ఇప్పటికే పెరిగిన ధరలతో అవస్థలు పడుతున్న ప్రజలకు మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు కేంద్ర ప్రభుత్వము గ్యాస్ ధరలు పెంచడంతో ఏమీ పాలు పోను పరిస్థితిలో ప్రజలు ఉండిపోయారు.

కృష్ణా నదిలో జారిపడి అన్నదమ్ముల మృతి
చావులోను విడిపోని అన్నదమ్ముల బంధం
గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు
తల్లిదండ్రులకు మిగిలిన పుత్రశోకం కన్నీటి పర్యంతమైన చింత్రియాల గ్రామం





2 లో..

# చింత్రియాలలో విషాదం

**చింతలపాలెం (ప్రభాతవార్త) మార్చి 11:**
పవిత్ర రంజాన్ మాసంలో సంతోషంగా గడపవలసిన ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. సరదాగా గేదెలను కాయుటకు కృష్ణానది ఒడ్డుకు వెళ్లిన ఆ ఇద్దరు అన్నదమ్ములు ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయి విగతా జీవులుగా మారి వస్తారని ఎవరు ఊహించలేదు. అందులోనూ ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు కావడం ఆ గ్రామాన్ని, కుటుంబ సభ్యులను పూర్తిగా

# నాడు సంకల్పం.. నేడు సాకారం....

## మొదటి పేజీ తరువాయి..

ఇల్లు ప్రారంభోత్సవం చేసి పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించిన పనులు పరిశీలించనున్నారు. అలాగే మరికొన్ని కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయమన్నారు. ప్రాజెక్టు ప్రారంభం నుంచి నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఇళ్ల నిర్మాణాలు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి పనులను ఎప్పటికప్పుడు సందర్శించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. సెప్టెంబర్ నాటికి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనులు వేగవంతం చేస్తున్నారు.

**చివరి ఆయకట్టుకు ప్రత్యామ్నాయ జలవనరు :**

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో స్థిరీకరించిన భూములకు ప్రతి ఏడాది పూర్తిస్థాయిలో నీరు అందని పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఎడమ కాల్వ చివరి ప్రాంతాల్లో 70 నుంచి 80 శాతం మేరకే నీరు చేరుతుండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వల లైనింగ్, మరమ్మతులు చేపట్టినా సమస్య పూర్తిగా నివారించలేకపోయారు. ఈ నేపథ్యంలో పులిచింతల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌ను వినియోగిస్తూ కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా ముక్యాల బ్రాంచి కెనాల్‌లోకి మళ్లించే ప్రణాళికకు రూపం ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తయితే చివరి ఆయకట్టు భూములకు సమయానికి సాగునీరు చేరే అవకాశం ఉంది. దీర్ఘకాలంలో భూగర్భజలాలు పెరగడంతో పాటు పంటల స్థిరత్వం మెరుగుపడనుంది. రైతులు రెండు పంటలు సాగు చేసే పరిస్థితి ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు. వ్యవసాయ వ్యయభారం తగ్గి దిగుబడులు పెరిగే అవకాశముంది.

**రూ.1,642 కోట్లతో బృహత్తర ప్రాజెక్టు :.**

మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకానికి రూ.1,642 కోట్ల అంచనా వ్యయం కేటాయించారు. మఠ్టపల్లి మండలంలోని 9 గ్రామాలు, చింతలపాలెం మండలంలోని 5 గ్రామాలు, మేళ్లచెరువు మండలంలోని 9 గ్రామాలు కలిపి మొత్తం 23 గ్రామాలకు సాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించారు. సుమారు 198 ఎకరాల భూమిని భూసేకరణ చేసి రైతులకు రూ.53 కోట్లకు పైగా పరిహారం చెల్లించారు. 16 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు పంపుసెట్లను ఏర్పాటు చేయనున్నారు. సుమారు 160 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోతల చేసే విధంగా సాంకేతిక రూపకల్పన చేశారు. పాతవెల్లటూరు నుంచి ముక్యాల బ్రాంచి కెనాల్ వరకు సుమారు 20 కిలోమీటర్ల మేర రెండు ప్రధాన స్టీల్ పైపులైన్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే 8.5 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు దశలవారీగా కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ నాటికి నిర్మాణం పూర్తిచేయాలనే లక్ష్యంతో యంత్రాంగం పనిచేస్తోంది.

**హుజూర్నగర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు తుదిదశ :**

హుజూర్నగర్ పట్టణ పరిధిలో 110 ఎకరాల్లో రూ.125 కోట్లతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగంగా సాగుతున్నాయి. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైపులైన్, విద్యుత్ కనెక్షన్లు, మొక్కల నాటకం, వైట్‌వాష్ వంటి పనులు తుదిదశలో ఉన్నాయి. ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 325 చదరపు అడుగులు కాగా, ఒక్కో యూనిట్ నిర్మాణ వ్యయం సుమారు రూ.6 లక్షలుగా ఉంది. భూమి విలువతో కలిపి ఒక్క ఇల్లు సుమారు రూ.10 లక్షల వ్యయంతో రూపుదిద్దుకుంటోంది. మౌలిక వసతుల కోసం అదనంగా రూ.75 కోట్ల వరకు నిధులు వినియోగిస్తున్నారు. మొదటి విడతలో 1,000 మంది లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. మిగిలిన లబ్ధిదారులకు రెండో విడతలో ఇళ్లు కేటాయించనున్నారు.

**మోడల్ హౌసింగ్ కాలనీ సదుపాయాలకు 20 కోట్లు మంజూరు :**

పురపాలక సంఘం పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్ రూమ్, మోడల్ హౌసింగ్ కాలనీలో పాఠశాల భవనంతో పాటు, కమ్యూనిటీ హాల్,అంగన్ వాడి భవనం,షాపింగ్ కాంప్లెక్స్ ఇతర మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల నిధులు మంజూరు చేసింది.ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది.సాగునీరు-గృహ నిర్మాణంలో ద్వంద్వ పురోగతి.జిల్లాలో ఒకవైపు సాగునీటి ప్రాజెక్టు పనులు వేగవంతమవుతుండగా, మరోవైపు పేదల గృహ నిర్మాణ కార్యక్రమం తుదిదశకు చేరుకోవడం గమనార్హం. ఎత్తిపోతల పథకం పూర్తయితే వచ్చే దశాబ్దాల పాటు 45 వేల ఎకరాలకు నీటి భద్రత లభించనుంది. ఇందిరమ్మ ఇళ్ల పూర్తి కావడంతో గృహహీన కుటుంబాలకు స్థిర నివాసం అందనుంది. వ్యవసాయాభివృద్ధి, గృహ భద్రత కలిసొస్తే ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని స్థానికులు భావిస్తున్నారు. సాగునీటి లభ్యత పెరగడం వల్ల రైతుల ఆదాయం మెరుగుపడితే గ్రామీణ జీవనోపాధికి స్థిరత్వం వస్తుందని అంచనా వేస్తున్నారు. సమాంతరంగా సాగుతున్న ఈ రెండు కార్యక్రమాలు సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి దిశగా కీలకమైన అడుగులుగా వేస్తూ కనిపిస్తున్నాయి.






# జనాభా అన్నింటికీ ప్రామాణికం

## మొదటి పేజీ తరువాయి..

ఒక దేశానికి జనగణన అతి ముఖ్యమని, ముఖ్యంగా దేశ అభివృద్ధి జనాభా పైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలకు అవసరమైన పథకాల రూపకల్పనలో, అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పాత్ర వహిస్తుందని అన్నారు.అన్నింటికీ ప్రామాణికం జనాభానే అని, ఆ ప్రాంత జనాభాను బట్టి నిధుల కేటాయింపు, అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, అందువల్ల జన గణను అందరూ సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా జన గణన చేపట్టడం జరుగుతున్నదని, జనగణ కై ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు, హ్యాండ్ బుక్స్ అన్నిటిని జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు.జనగణన రెండు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందని, కుటుంబాలు,మనుషుల లెక్కలు సేకరించడం జరుగుతుందన్నారు.2027 జన గణనలో భాగంగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహించడం జరుగుతుందని, సరైన సమాచారంతో జనగణన చేపట్టాలని ఆయన కోరారు. జిల్లాలోని తిప్పర్తి మండలంలో పైలట్ ప్రాజెక్టు పద్ధతిన జనగణన నిర్వహించడం జరిగిందని, ఎన్నికల మాదిరిగానే జనగణనను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జనగణనకు గాను అవసరమైన టెక్నికల్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించాలని, చురుకైన వ్యక్తులను నియమించాలని ఆయన ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా ఉన్నందున సరైన వ్యక్తులను సూపర్వైజర్లుగా నియమించాలని, ఆరుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించాలని, మార్చి 31 నాటికి వీరిని నియామకం పూర్తిచేయాలని, అలాగే ఈ నెల 12లోగా టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని, ఈనెల 21 నుంచి 23 వరకు టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి 600 నుండి 700 జనాభాకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ రఘు మాట్లాడుతూ జన గణనలో సూపర్వైజర్ తో పాటు, ఎన్యూమరేటర్లు, చార్జ్ ఆఫీసర్ల పాత్ర కీలకమని అన్నారు. జనగణనను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, 2011లో నిర్వహించిన జనగణన 16 సంవత్సరాల తర్వాత తిరిగి ఇప్పుడు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ విడత యాప్ లో ఎన్యుమరేషన్ చేయడం జరుగుతుందని, సూపర్వైజర్లు కూడా ఆన్లైన్లోనే వీటిని సరి చూసుకోవచ్చు అని, పోర్టల్ లో డీటెయిల్స్ అన్ని నమోదు చేయవలసి ఉంటుందని, జనగణన డేటా కరెక్ట్ గా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, తదితరులు ఉన్నారు.

# ధరల పెంపుపై పెదవి విరుపు

## మొదటి పేజీ తరువాయి..

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళనలు చేపడుతున్నారు. ప్రధానంగా వామపక్షాలు వాటి అనుబంధ సంఘాల నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో నాయకులు విమర్శలు చేస్తూ పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని వారు లేరు. 90 శాతం వరకు ప్రజలు గ్యాస్ కనెక్షన్స్ కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరలు భారంగా పరిణమించాయని వాపోతున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో గ్యాస్ కనెక్షన్స్ కలిగిన వారు ఎందరో ఉన్నారు. వివిధ పథకాల కింద కనెక్షన్లను పొందారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పెంచిన గ్యాస్ ధరలను పరిశీలిస్తే గృహ వినియోగానికి సంబంధించి 14.2 కిలోల సిలిండర్‌కు 60 రూపాయలు పెంచింది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై 114 రూపాయలను పెంచింది. ప్రస్తుతము సిలిండర్ ధర రూ. 925 ఉండగా 60 రూపాయలు పెంచడంతో 985 పెరిగింది. వాణిజ్య సిలిండర్ ధర రూ. 2026 ఉండగా రూ. 2,140 కి పెంచారు. సామాన్య ప్రజలతో పాటు చిరు వ్యాపారస్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతంత మాత్రం ఆదాయాలతో సతమతమవుతున్న వారికి పెంచిన ధరలు గుది బండగా మారాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 3,66,474 గ్యాస్ కనెక్షన్లు. ఉజ్వల పథకం కింద 44,322 కనెక్షన్లు దీపం పథకం కింద 55,537 కనెక్షన్లు సాధారణ కనెక్షన్ లు 2,66,615 ఉన్నాయి. పెరిగిన ధరలతో ప్రజలపై రెండు కోట్ల రూపాయలకు పైగా భారం పడనుంది. సామాన్య ప్రజలు సంవత్సరములో ఆరు నుంచి ఏడు సిలిండర్లు వినియోగిస్తున్నారు. అధిక గ్యాస్ వినియోగం ఉంటే మరో ఒకటి రెండు సిలిండర్లు అదనంగా వాడాల్సి వస్తుంది. దీంతో భారమైందని విద్యుత్ వినియోగదారు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిలిండర్ కు రూ. 500 చొప్పున రాయితీ ఇస్తామని ఇస్తామని అమలు చేయకపోవడంతో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకం నీరుగారిందని వినియోగదారులు అంటున్నారు. ప్రస్తుత బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ గ్యాస్ వినియోగిస్తున్నారు. కట్టెల పొయ్యిలు, స్టవ్ లను ఉపయోగించే పరిస్థితులు లేవు. అంతా రెడీమేడ్ జీవితానికి అలవాటు పడిన క్రమంలో గ్యాస్ కనెక్షన్ ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో కనెక్షన్ల సంఖ్య పెరగడంతో పాటు గ్యాస్ వినియోగం కూడా పెరిగింది. వినియోగం పెరగడంతో ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుత ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దేశాల నడుమ నడుస్తున్న యుద్ధం నేపథ్యంలో కూడా గ్యాస్ ధరల పెంపుపై ప్రభావము చూపుతుందనేది ప్రతి చోట చర్చనీ అంశమైంది. ఈ క్రమంలోనే ధరలు పెరిగాయని స్పష్టమవుతుంది. పలు రాజకీయ పక్షాల నాయకులు మాత్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆందోళనలకు సిద్ధమవుతున్నారు.

# చింత్రియాలలో విషాదం

## మొదటి పేజీ తరువాయి..

శోకసంద్రంలో ముంచేసింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..మండలంలోని చింత్రియాల రెండవ ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో నివాసం ఉంటున్న షేక్ సైదుస్సేన్ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట పట్టణంలో ఉర్దూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ క్రమంలో రంజాన్ మాసం కావడంతో సెలవుల్లో భాగంగా ఇరువురు అన్నదమ్ములు ఇంటికి వచ్చారు. మంగళవారం రోజున ఆ గ్రామ పరిధిలో ఉన్నటువంటి లిఫ్టు వద్ద నది ఒడ్డున గేదెలను మేపుటకు వెళ్లారని, ఒకరు నీటిలోకి దిగి లోతుగా ఉండటంతో జారిపోగా, మరొకరు తనను కాపాడే ప్రయత్నంలో నీటిలోకి దిగాడు. ఆ ప్రాంతం లోతుగా ఉండటంతో ప్రమాదవశాత్తు అన్నదమ్ములు ఇరువురు నీటిలో గల్లంతయ్యారు. సోదరులు ఇరువురు ఇంటికి రాలేదని అనుమానంతో పరిసర ప్రాంతాలను వెతికి, అనుమానంతో నది వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులు చూడగా వారు కనిపించలేదు. దీంతో పోలీసులకు సమాచారం చేరవేసి, నది వద్దకు వెళ్లి నీటిలో మునిగి ఉంటారని అనుమానాలు రావడంతో వెంటనే పోలీసులు సహాయంతో, గజ ఈతగాళ్ళు, మత్స్యకారులు పడవల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ వారి మంగళవారం ఆచూకి లభించలేదు. బుధవారం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందానికి సమాచారం చేరవేయడంతో ఎన్ డి ఆర్ ఎఫ్‌సిబ్బంది నది వద్దకు చేరుకుని, పోలీసులు మత్స్యకారులు కలిసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్న కాల సమయంలో ఇద్దరు అన్నదమ్ములు షేక్ సమీర్ (15), షేక్ సద్దాం (13) లు విగత జీవులుగా మారి నదిలో దొరికారు. దీంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగి కుప్పకూలిపోయారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నది పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# మత్తుపదార్థాలకు అలవాటు పడి...చోరీల బాట

నిందితుడు అరెస్టు , బంగారు వెండి నగలు స్వాధీనం





**హుజూర్ నగర్ క్రైమ్, మార్చి11, ప్రభాతవార్త:** మత్తు పదార్థాలు జల్సాలకు అలవాటు పడి తాళాలు వేసి ఉన్న ఇళ్ళల్లో చోరీలకు పాల్పడుతున్న యువకుడిని హుజూర్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. హుజూర్ నగర్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మోహన్ బాబు కేసు వివరాలు వెల్లడించారు. సోమవారం పట్టణంలోని మట్టంపల్లి బైపాస్ రోడ్ లో ఎస్ ఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తున్నారు .ఈ క్రమములో గోవిందాపురం వైపు నుంచి ఓ వ్యక్తి వస్తూ పోలీసులను చూసి అనుమానాస్పదంగా కనిపించాడు .దీంతో పోలీసులు అతని దగ్గరకు వెళ్ళి తనిఖీ చేయగా అతని జేబులో కొన్ని బంగారు వెండి వస్తువులు దొరికాయి. వాటి గురించి అతన్ని అడగగా పొంతన లేని సమాధానం చెప్పాడు . దీంతో పోలీసులు అతన్ని స్టేషన్ కు తరలించి తమదైన శైలి లో విచారించగా గోవిందపురం కాలనికి చెందిన కొప్పుల శ్రీకాంత్ అదే కాలనీలో వారం రోజుల క్రితం కామళ్ల వీరస్వామి ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లింది చూసి ఆ ఇంట్లో చోరీ చేసిన బంగారు వెండి వస్తువులను విక్రయించటానికి వెలుతున్నట్లు నేరం అంగీకరించాడని ఎస్ ఐ తెలిపారు. మరింత లోతుగా విచారించగా రెండు నెలల క్రితం పట్టణంలోని వెంకట్ నగర్ లోని కస్తాల పార్వతి ఇంటి తాళం పగలకొట్టి మూడు తులాల నాన్ తాడు దొంగిలించినట్లు అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడు నుంచి మూడు తులాల నాన్ తాడు ,18 తులాల వెండి పట్టీలు , 2తులాల 7 గ్రాముల బంగారం చెవి దిద్దులు, రోల్డ్ గోల్డ్ చైన్ రికవరీ చేసి నిందితున్ని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు . నిందితుడు గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్నట్లు శ్రీకాంత్ పై గతంలో హుజూర్ నగర్, గరిడేపల్లి పోలీసు స్టేషన్ లలో గంజాయి కేసులు నమోదు అయినట్లు అలాగే ఇతనిపై భార్య కూడా కేసు పెట్టగా ఆ కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఎస్ ఐ మోహన్ బాబు తెలిపారు . రానున్న వేసవి కాలంలో దొంగతనాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నందున గృహ యజమానులు తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సూచించారు. విలేకరుల సమావేశంలో సిబ్బంది పి శ్రీనివాసరెడ్డి , సి .ఎచ్. నరేష్, బి వెంకటేశ్వర్లు, టి. పాపారావు పాల్గొన్నారు .




## లారీ ఢీకొని ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**మోతె, మార్చి 11 ప్రభాత వార్త...**



మండలంలో మామిళ్లగూడెం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన సారంగి రామరావు, దాసరి కోటయ్యలు సారంగి రామరావుకు చెందిన బైక్ పై రోజువారీ కూలీ పనుల కోసం సూర్యాపేటకు వెళ్లి తిరిగి తమ గ్రామానికి వెళ్తున్నారు. మంగళవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో మామిళ్లగూడెం గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ సమీపానికి చేరుకోగా, సుద్ద లోడ్‌తో వెళ్తున్న లారీ వెనుక నుంచి వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడగా, సారంగి రామరావుకు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దాసరి కోటయ్యకు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న తుమ్మలపల్లి గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన కోటయ్యను సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన రామరావు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్ అంగోతు సురేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# డబ్బుల వివాదం విషాదం..

అధిక వడ్డీ వేధింపులు.. దాడిలో వ్యక్తి మృతి







**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 11** నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి వేధింపులకు గురిచేస్తున్న ఘటన నల్గొండ జిల్లాలో చోటుచేసుకుంది. అప్పు డబ్బుల విషయంలో జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సూర ఆంజనేయులు అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన ఒర్సు శంభులింగానికి కొంతకాలం క్రితం అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చినట్లు సమాచారం. అప్పు మొత్తం ఇప్పటికే చెల్లించినప్పటికీ ఇంకా రూ.80 వేల వడ్డీ రావాలని ఆంజనేయులు శంభులింగాన్ని వేధిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం శంభులింగాన్ని తన ఇంటికి పిలిపించిన ఆంజనేయులు, మిగిలిన వడ్డీ డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు సమాచారం. అయితే ఇప్పటికే అసలు మరియు వడ్డీ చెల్లించానని, ఇక అధిక వడ్డీ చెల్లించలేనని శంభులింగం చెప్పడంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆంజనేయులు దాడి చేయడంతో శంభులింగం తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడిన శంభులింగాన్ని కుటుంబ సభ్యులు వెంటనే నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. అయితే ఛాతీలో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ శంభులింగం (60) మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, గతంలో పెద్దమనుషుల సమక్షంలో రూ.80 వేల అప్పు చెల్లించినప్పటికీ ఇంకా డబ్బులు రావాల్సి ఉందని చెప్పి ఇంటికి పిలిపించి సూర ఆంజనేయులు దాడి చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా, గతంలో కూడా అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ ప్రజలను వేధించిన విషయంలో సూర ఆంజనేయులుపై పలు కేసులు నమోదైనట్లు సమాచారం. అతని తండ్రి సూర రాములు పై కూడా గతంలో కాల్‌మనీ వేధింపుల కేసులు నమోదయ్యాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు నార్కట్‌పల్లి సీఐ నాగరాజు ఎస్ఐ పందిరి విష్ణుమూర్తి తెలిపారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మెగా హెల్త్ క్యాంప్‌ను విజయవంతం చేయండి

**మఠంపల్లి. మార్చి 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 15న మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేయాలని వైద్యాధికారి కళ్యాణి అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ వైద్య శిబిరంలో స్త్రీల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్ భాగం వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ విభాగం వైద్యనిపుణులు, డెంటల్ వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేస్తారని ప్రజలందరూ ఈ మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా వాటర్ ట్యాంకుల శుభ్రత

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 11**



ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో పారిశుద్ధ్య వారోత్సవాల సందర్భంగా గ్రామంలోని వాటర్ ట్యాంకులను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని చెరువుగట్టు గ్రామంలో గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులచే గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వారాల రమేష్, మల్ల శంకర్, రేగట్టే వెంకన్న రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నన్నూరు రవీందర్ రెడ్డి, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ జి కళాశాల అధ్యాపకులకు ప్రొఫెసర్లుగా పదోన్నతి

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 11, ప్రభాత వార్త:**



నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, రసాయనశాస్త్ర విభాగం అధిపతి డా. అంతటి శ్రీనివాసులు ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు. ఈ మేరకు తెలంగాణ కళాశాల విద్యా కమీషనర్ శ్రీ దేవసేన బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ క్లబ్ తరపున వారిద్దరినీ ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్యాశాఖ నిబంధనల ప్రకారం, వారి సుదీర్ఘ అనుభవం మరియు విద్యా రంగంలో వారు చేసిన సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పదోన్నతులను కల్పించింది. డెబ్బయి ఏళ్ల ఎన్ జి కళాశాల చరిత్రలో ఇక్కడ పనిచేస్తోన్న అధ్యాపకులకు ప్రొఫెసర్లుగా పదోన్నతి రావడం ఇదే మొదటి సారి కావడం గమనార్హం. వీరిరువురు గత కొన్నేళ్లుగా ఈ కళాశాలలో విద్యార్థుల ప్రగతికి, పరిశోధనలకు ఎంతో కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పి. రవి కుమార్, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, విద్యాత్మిక సమన్వయకర్త బత్తిని నాగరాజు, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, భౌతిక శాస్త్ర విభాగ అధ్యక్షులు డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఆంగ్ల విభాగం అధ్యక్షులు డా. వై. వి. ఆర్. ప్రసన్న కుమార్, చరిత్ర విభాగం అధ్యక్షులు డా. బట్టు కిరీటం, వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యక్షులు డా. నాగరాజు, అధ్యాపకులు డా. అనిల్ అబ్రహం, డా. అనిల్ బొజ్జ, డా. బి. వెంకటేశ్వర్లు, డా. జ్యోత్స్న, డా. జి. భాగ్యలక్ష్మి, ఎన్. కోటయ్య, డా. ఏ. మల్లేశం, వెంకట్ రెడ్డి తదితర అధ్యాపకులు వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యత డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి

**నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నడిగూడెం మండల పరిధి వల్లాపురం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ పాల్గొని నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చిక్కు కోవద్ద ని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సి న,



తొలగించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని సంస్కరించి నేరరాహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారు, పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అని తెలిపారు.. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. వేధింపులపై డయల్ 100 కు ఫోన్ చేస్తే పోలీసులు బాధితుల వద్దకు వెళ్ళి పిర్యాదు స్వీకరించి బాధితుల వద్దనే కేసు నమోదు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సరిత, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత..

**అనంతగిరి మార్చి 11 ప్రభాత వార్త:**

పోలీసు శాఖ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ప్రజా భరోసా ఆధ్వర్యంలో ఈరోజు అనంతగిరి మహిళా సమభావన సంఘం కార్యాలయం నందు మహిళా భద్రత రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ మహిళలు బాలల పట్ల చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, ఎవరైనా వేదింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీస్ శాఖ మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే పోలీసు వారు బాధితుల ఇండ్లకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించి ఇంటి వద్ద నుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలపై పరిమితికి మించి ఎక్కకూడదని డ్రైవర్ పక్కన కూర్చొని ప్రయాణించకూడదని మహిళలకు వివరించారు. ఇల్లు చక్కదిద్దినట్లుగానే సమాజాన్ని చక్కదిద్దే బాధ్యత మహిళలపై ఉన్నదని పిల్లలు చెడు దారిన వెళ్లకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ



వహించాలని సూచించారు. మహిళలు ఇంటి వద్ద నుండి డబ్బు సంపాదించవచ్చని సువర్ణ అవకాశం ఉందని సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత సమాచారం అడిగితే సమాచారాన్ని ఇవ్వకూడదని కోరారు. అపరిచితులకు మన గుర్తింపు వివరాలు బ్యాంకు వివరాలు ఇచ్చినట్లయితే సైబర్ మోసాలు చేస్తారని ఆర్థిక నష్టం కలిగిస్తారని సూచించారు. కావున మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వసబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




**మునగాల, మార్చ్ 11, ప్రభాతవార్త :**

ప్రభుత్వం రైతుల సహాయార్థం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు అన్నారు. సబ్సిడీ యంత్రాల పంపిణీలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన రైతు పరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 50 సబ్సిడీ పై జయసన్ కంపెనీ వరిగడ్డి కట్టే మెషీన్ బేలర్ కు దరఖాస్తు చేసుకోగా, రైతుకు మంజూరైన బేలర్ ను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తాడ్వాయి గ్రామ సర్పంచి కొలిశెట్టి రాం బాయమ్మ బుచ్చి పాపయ్య, ఉప సర్పంచ్ వట్టావుల సైదులు, లబ్ధిదారు రైతు పరెడ్డి శ్రీనివాసరెడ్డి కొండమీది సురేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలకు పూజలు



**అనంతగిరి మార్చి 11 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో కొలువైన సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వాహకులు జరిపారు. ఈ సందర్భంగా జాతరకు విచ్చేసిన పూజారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజారులకు అన్నదాన దాతగా స్థానిక 2వ వార్డు మెంబర్ కంబాల ఉమా వ్యవహరించారు. రెండు రోజులు పాటు జరిగే జాతర ఉత్సవాలకు సొంత ఖర్చులతో అమ్మవారి పూజారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నట్టు ఉమా పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు సహకారంతో వార్డు మెంబర్గా గెలుపొందానని, దానికి కృతజ్ఞత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. ముస్ముందు గ్రామంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తన వంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు.




# అనుకున్న లక్ష్యాలను సాధించాలి



**నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త :**

విద్యార్థులు మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని మండల విద్యాశాఖ అధికారి వనం సత్యనారాయణ అన్నారు. మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్, పెన్సిల్స్ తదితర మెటీరియల్ పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలను సాధించాలన్నారు. సబ్జెక్టుల్లో మంచి మార్కులు వచ్చేలా పరీక్షలు రాయాలి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలన్నారు. భయాన్ని విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయిశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ ను సన్మానించారు.

# భారమైన గ్యాస్ ధరల పెంపు

**నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త**

:గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై మోయలేని భారం పడిందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై ఒక్కసారిగా 60 రూపాయలు పెంచడం అన్యాయం అన్నారు. ధరలను పెంచుతూ పోతున్నారే తప్ప తగ్గించడం లేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతంగా గ్యాస్ ధరలు పెరిగాయని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వము విఫలమైందన్నారు. పెంచిన ధరలను తగ్గించకపోతే సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలన్నారు.

# రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీక



**అనంతగిరి మార్చి 11 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని ఫాతిమా మసీద్ లో రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం మత పెద్దలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నకిరికంటి వీరభద్రమ్మ యల్లయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకని అన్నారు కార్యక్రమంలో ఫాతిమా మసీద్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన విందును గ్రామస్తులు ఆరగించారు. అనంతరం గ్రామ పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గవిని రామకృష్ణ, గ్రామ పెద్దలు వేనేపల్లి వెంకటేశ్వరరావు, డేగ కొండయ్య, ఎరసాని కుమార్ మస్జిద్ కమిటీ సభ్యులు సయ్యద్ జాన్, యాసిన్ సొందు, అబ్దుల్ రజాక్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు

## పశువుల్లో ముందస్తుకు వ్యాధి నివారణ చర్యలు చేపట్టండి

త్రిపురారం, మార్చి 11. ప్రభాతవార్త :.

పశుసంపద వ్యాధుల బారిన పడకుండా వాటికి ముందస్తుపు వ్యాధి నిరోధక టీకాలు వేయించి కాపాడుకోవాలని మండల పశు వైద్యులు డాక్టర్ చందూరి నాగేంద్ర అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంతో పాటు అంజనపల్లి గ్రామాలలో కార్యక్రమాన్ని అంజన పల్లి పశువైద్యులు డాక్టర్ సంకల మధ్ది శశికళ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువుల్లో వచ్చినప్పుడు మూతిలో, కాళ్లగి ట్టల మధ్య పుండ్లు వచ్చిపాడి పశువులు నిరసించి పాల దిగుబడి తగ్గుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో



చేపట్టి ఈ కార్యక్రమం సందర్భంగా మండలంలోని అన్ని పశువైద్యశాలలు ఉదయం 11 గంటల తర్వాత తీస్తున్నందున రైతులు సహకరించాలన్నారు. 20 ఆవులకు 402 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణటీ కాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, పశు వైద్య సిబ్బంది ఎం డి అసిమ్ హుసేన్, ఎల్. రామకోటి, గోపాల మిత్రులు అశోక్, సైదులు తదితరులున్నారు.

## రైతులు పంటల మార్పిడి పద్ధతులను పాటించాలి

హాలియా, ప్రభాతవార్త, మార్చి 11:

రైతులు పంటల మార్పిడి పద్ధతులను పాటించాలని అందువల్ల పురుగుల ఉత్పత్తి తగ్గడమే కాకుండా భూమి సారం పెరుగుతుందని హాలియా ఏడీఏ సరిత, ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త శివప్రసాద్ లు అన్నారు. బుధవారం అనుముల రైతు వేదికలో వరి పంటలు రైతులకు ఉపయోగపడే వివిధ రకాల వంగడాల గురించి, నూనె గింజల పంటల సాగు ప్రాముఖ్యత, పంటల మార్పిడి ప్రయోజనాలు, సమగ్ర పంటలు యాజమాన్యం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరి పంటలో సీజన్ బట్టి, సమయాన్నిబట్టి, చీడ పీడా లను బట్టి వేయవలసిన వరి వంగడాలు, వరి పత్తి పంటలలో వాడవలసిన ఎరువులు, యాజమాన్యం ఎరువుల వాడకం, మట్టి నమూనాల ప్రాముఖ్యత, నేల ఆరోగ్యం మీద దృష్టి సారించడం పలు అంశాలపై అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట ఎరువుల వాడడం వల్ల భూమి





ఆరోగ్యం మెరుగవుతుందని, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, ఏటీఎం వైస్ చైర్మన్ వేణుగోపాల్, హర్షిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

సూర్యాపేట టౌన్, మార్చి 11, ప్రభాతవార్త

:ఈ నెల 21న జరిగే రంజాన్ పర్వదినం పురస్కరిం చుకుని ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని మునిసిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం భాషా నాయక తండాలో గల ఈద్గాను పరిశీలించి మాట్లాడారు. వేలాదిమంది ముస్లిం సోదరులు ఈద్గాకు చేరుకుని ప్రార్థనలు చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈద్గామైదానంలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్రార్థనకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పండగ రోజున నీటి వసతి కల్పించాలన్నారు. పట్టణంలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని, విద్యుత్ బల్బులు లేని చోట బల్బులను ఏర్పాటు చేయాలని, మసీదుల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సంధ్రపాటి విజయ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, డి ఈ సత్య రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, 13 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా మహేష్, రమేష్, ఉప్పలయ్య, రసూల్, చాంద్ పాషా, రఫీ, చౌకత్ అలీ, బిక్షం, సాయి, జవాన్ రఫీ, వార్డు ఆఫీసర్ నరేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పర్యటనలు

మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి.

సూర్యాపేట, మార్చి 11 (ప్రభాత వార్త)

: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపల్ యంత్రాంగం కృషి చేస్తున్నట్లు సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణంలోని 15, 17, 27, 28, 31, 36, 46, 47 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, మురుగు కాలువల పరిస్థితి, రహదారుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డుల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రత కార్యక్రమాలను మరింత వేగవంతం



చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ప్రజలు కూడా పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని, ఇంటి వద్దే తడి-పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నూతనకల్... మార్చి 11 ప్రభాతవార్త...

మండల పరిధిలోని చిల్లకుంట్లగ్రామంలో బుధవారం తొట్లమాల్సూర్ 26 వ వర్ధంతి సందర్భంగా స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా దిశిలీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావుమాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కల్లుగీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ తొట్ల మన్సూర్ చేసిన పోరాటాలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలోదిశిలీ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచి సామ సురేందర్ రెడ్డి మండల కమిటీ సభ్యులు అంజపల్లి లక్ష్మయ్య బొజ్జ శీను ఎర్ర ఉప్పల్ రెడ్డి బాణాల విజయ్ రెడ్డి పులుసు లింగయ్య ఉప్పల లచ్చయ్య పంతం వెంకన్న బత్తుల వెంకన్న పటేల్ వెంకన్న కూసు సుక్కమ్మ ఇరుగు రమేష్ పుల్సూరి వెంకట ముత్యం ఊపునుతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు







## మున్మ రంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు

త్రిపురారం, మార్చి 11. ప్రభాతవార్త:.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 6 నుండి 15 వరకు చేపట్టే కార్యక్రమాలలో భాగంగా బుధవారం స్థానిక విద్యుత్ ఉపకేంద్రం వద్ద విద్యుత్ ఏఈ ఆడావత్ బాలు, స్థానిక సర్పంచ్ బై రం లక్ష్మి కృష్ణ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రం పరిసర ప్రాంతాల్లో కంప చెట్లు పిచ్చి మొక్కల తొలగింపు తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బై రం కృష్ణ, విద్యుత్, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

పెద్దవూర మార్చి 11 ప్రభాతవార్త

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమని జెడ్ పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరి రాము అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ లో 20002001 బ్యాచికి చెందిన పదవ తరగతి విద్యార్థులు రూ. 11 వేల విలువైన వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ ను అందజేయడం మంచి శుభ పరిణామం అన్నారు. అందజేసిన వారిలో కోట అంజి, చిరంజీవి, సైదులు, నాగయ్య, యాదగిరి తదితరులున్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎంఈఓ హాలియా, ప్రభాతవార్త, మార్చి 11:



విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని అనుముల మండల విద్యాధికారి మారేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముచ్చర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. అదేవిధంగా గ్రామంలోని పూర్వ విద్యార్థి అనుముల సురేష్ తండ్రి అనుమల సోమయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాసచార్యులు, శ్రీనివాస్, చక్రవర్తి, రవి, శ్రీనివాస్, స్వర్ణలత, శ్రీ లక్ష్మి, విజేందర్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ భద్రత ,సైబర్ మోసాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



తుర్కపల్లి మార్చి 11 ప్రభాతవార్త

గ్రామీణ సమాజాభివృద్ధి, సమాజ సేవ కార్యక్రమాల్లో భాగంగా తుర్కపల్లి మండలం కొండాపురం ,రుస్తాపురం గ్రామాల్లో అవుట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణగూడ ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమెన్స్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ సమన్వయకర్త డాక్టర్ పి ఝాన్సీ లక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్లైన్ మోసాలు ఎలా జరుగుతాయి.సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం ఎలా ఉండాలి. వ్యక్తిగత ఆర్థిక సమాచారాన్ని ఎలా రక్షించుకోవాలని అంశాలను వివరించారు .డిజిటల్ చెల్లింపులు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, సైబర్ నేరాలను ఎలా నివేదించాలో వివరించారు. నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు పై ప్రదర్శనను చేశారు విద్యార్థులు నోట్లలో ఉండే వాటర్ మార్క్ సెక్యూరిటీ థ్రెడ్ మైక్రో లెటర్ ఇన్ రంగు మారే ముద్రణ వంటి భద్రతా లక్షణాలను పరిశీలించడం ద్వారా నకిలీ నోటు ఎలా గుర్తించాలో వివరించారు. అదనంగా లంచగొండితనం అవినీతి నిరోధక పై అవగాహన కల్పించారు. నైతిక విలువలు పారదర్శకత బాధ్యతాయుతమైన పౌరసత్వం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనరసింహారావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పరీక్ష పాడ్స్ అందజేత

రాజాపేట, మార్చి 11 (ప్రభాత వార్త ) :

మండలంలోని దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్పంచ్ నడిమింటి నరేష్ పరీక్ష పాడ్స్ అందజేసీ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.

జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మికి ఘన సన్మానం రాజాపేట, మార్చి 11 ప్రభాతవార్త మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆలేరు ప్రాజెక్టు స్థాయిలో అంగన్వాడీ టీచర్ రాపాక భాగ్యలక్ష్మి, ఆయా యాదమ్మ లకు అవార్డులను అందజేశారు. భువనగిరి మున్సిపల్ చైర్మెన్ తంగళ్లపల్లి శ్రీవాణిరవికుమార్, వైస్ చైర్మెన్ పోతంశెట్టి మంజులవెంకటేశ్వర్లు, సిడిపివో రేకల స్వరాజ్యం లు శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా అంగన్వాడి టీచర్ గా నియమితులైన భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు చెప్పారు.

## జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్ ఘన సన్మానం

రాజాపేట, మార్చి 11 ప్రభాతవార్త



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆలేరు ప్రాజెక్టు స్థాయిలో అంగన్వాడీ టీచర్ రాపాక భాగ్యలక్ష్మి, ఆయా యాదమ్మ లకు అవార్డులను అందజేశారు. భువనగిరి మున్సిపల్ చైర్మెన్ తంగళ్లపల్లి శ్రీవాణిరవికుమార్, వైస్ చైర్మెన్ పోతంశెట్టి మంజులవెంకటేశ్వర్లు, సిడిపివో రేకల స్వరాజ్యం లు శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా అంగన్వాడి టీచర్ గా నియమితులైన భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు చెప్పారు.

## వైభవంగా నాంచారమ్మ ఆలయ వార్షికోత్సవం.

కోదాడ, మార్చి 10, ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల ఎరుకల నాంచారమ్మ తల్లి ఆలయం 6 వ వార్షికోత్సవం బుధవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు జరిపి తీరొక్కపూలతో అందంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుంభం ఉపేందర్, వైస్ చైర్మన్ రోశయ్య, ఎరుకల కుల సంఘం అధ్యక్షులు వెలుగు లింగయ్య, ఉపాధ్యక్షుడు సుల్తాని కృష్ణమూర్తి, స్థానిక కౌన్సిలర్లు రాయపూడి కాటం రాజు, సుల్తానీ సుజాత, రాంబాబు, గ్రామ పెద్దలు సామినేని రమేష్, ప్రమీల,నరేష్, రాధాకృష్ణ, అనంతరామయ్య ఎరుకల కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



చండూరు, మార్చి11,ప్రభాతవార్త:

చండూరు మండలంలో గల బోడంగిపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సమావేశాన్ని పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులు ఆనవాయితీగా ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం,పాఠశాల ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయడానికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ భవిష్యత్తు సంకల్పాన్ని వివరించారు.విద్యార్థులు ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## హోటల్స్ రెస్టారెంట్లలో తనిఖీ

చండూరు, మార్చి11,ప్రభాతవార్త:




చండూరు మున్సిపాలిటీలో గల హోటల్స్,ె ంస్టారెంట్లు,టిఫిన్ సెంటర్స్,బేకరి షాపులపై అధికారులు తనిఖీ నిర్వహించారు. నాణ్యత పాటించకుండా, సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లతో షాపుల యాజమానులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని,కనుక నాణ్యత పాటించని,సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న ఆయా షాపుల యజమానులకు రూ.7,500లు జరిమాన విధించారు.ఈ సందర్భంగా కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ హోటల్స్,రెస్టారెంట్లలో నాణ్యతను పాటించాలని,ఏ రోజుకు ఆరోజు వంటలు చేయాలని,ఫ్రిజ్‌లలో నిలువఉంచిన చికెన్,మటన్,వండిన కూరలను వాడరాదని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఇప్పటినుండి మున్సిపాలిటీలో ఉన్న అన్ని రెస్టారెంట్లు,హోటల్స్,టిఫిన్ సెంటర్లు,బేకరీలకు తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలిపారు.

## గాలికుంటువ్యాధి టీకాలను వేయించాలి



కొండమల్లేపల్లి, మార్చి11,ప్రభాతవార్త:

ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ గంధం నాగయ్య అన్నారు.కొండమల్లెపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆయన తన సిబ్బందితో కొలుముంతలపాడు గ్రామపంచాయతీ పరిధిలో పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను ప్రారంభించారు.కార్యక్రమాన్ని జిల్లా అధికారి డాక్టర్ జివి రమేష్ సమీక్షి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటువ్యాధి పశువులకు సోకే అత్యంత ప్రమాదకరం వైరస్ అని,ఈ వ్యాధి సోకడం వలన పశువులలో పాల దిగుబడి తగ్గుతుందని,పశువులు అనారోగ్యంబారిన పడుతాయని తెలిపారు.ముందు జాగ్రత్త చర్యగా టీకాలను రైతులు తమ పశువులకు తప్పనిసరిగా వేయించాలని,పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ఎస్ఏ నిర్మల,గోపాలమిత్ర భూతరాజు సైదులు,మైత్రి పద్మ,రైతులు పాల్గొన్నారు.




## మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు....

చండూరు, ,ప్రభాతవార్త :



రంజాన్ ఉపవాసదీక్షను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హైమద్ పట్టణ నాయకులకు ఇఫ్తార్ విందు మంగళవారం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబులు పాల్గొనగా, ఉపవాస విరమణ చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. శ్రీనివాసులు మాట్లాడుతూ రంజాన్‌మాసం శాంతి,సహనం,పరస్పర ప్రేమలకు ప్రతీక అన్నారు.అన్ని మతాలు అన్ని వర్గాల ప్రజలు కలిసి సోదరభావంతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపేతం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం,బుషిపాక వాసు,కొండ్రెడ్డి మధు,కటికం రమేష్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు పున్న సైదులు,ఐతరాజు మల్లేష్,పట్టణ కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు ఖలీల్,సయ్యద్ జావిద్ ,వహీద్,జానీ.తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ఖననం చేసిన తెలంగాణ స్పీకర్



చండూరు, మార్చి11,ప్రభాతవార్త:

ఎమ్మెల్యేలు దానం నాగేందర్,కడియం శ్రీహరి పార్టీ ఫిరాయింపుల కేసులో బుధవారం శాసనసభ స్పీకర్ క్లీన్‌చీట్ ఇవ్వడం చూస్తే రాజ్యాంగాన్ని ఖననం చేసినట్లుగా ఉన్నాదని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి అన్నారు.ఈ తీర్పు ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని అన్నారు.స్పీకర్ తీర్పువిస్మయపరుస్తోందని, ఇది ఖచ్చితంగా ప్రజాతీర్పును,ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే తప్ప ఇంకేమి లేదన్నారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని మరో ఎమ్మెల్యే కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తరపున ప్రచారం చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం పూర్తిగా అన్యాయమని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అప్రజాస్వామిక విధానాలకు ప్రజలు విసిగిపోయారని, ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకొచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వమే ఇంత బహిరంగంగా ఉల్లంఘిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమి సమాధానం చెబుతారన్నారు.రాజ్యాంగాన్ని రక్షి స్తామని ప్రగల్భాలు పలికే మీరు,మీ పార్టీ నేత చేసిన ఈ ఫిరాయింపును కాపాడేలా వచ్చిన ఈ తీర్పును ఎలా సమర్థిస్తారని,ఈ తీర్పు రాజ్యాంగానికి,ప్రజాస్వామ్యానికి తీరని అవమానమని, ఈ తీర్పును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## 108అంబులెన్సుఅధికారుల ఆకస్మిక తనిఖీ

చండూరు, మార్చి11,ప్రభాతవార్త:

చండూరు 108 అంబులెన్స్‌ను 108 జిల్లా అధికారులు ఎస్.కె.సలీం,ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ అధికారి ప్రదీప్‌లు బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, ఎమర్జెన్సీ పరికరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరి చారు. వేసవి కాలంలో అత్యవసర కేసులు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి నల్లగొండ 108 సిబ్బందికి సూచించారు.అదేవిదంగా 108 అంబులెన్స్ సేవలకు సహకరిస్తున్న చండూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మాస రాజు,డాక్టర్ బ్లెస్సిలకు కృతజ్ఞతలు తెలిపారు.వడదెబ్బ కేసులకు తక్షణ ప్రాథమిక చికిత్సగా శరీరాన్ని చల్లబరిచే ఐస్‌బాక్స్,టవల్ క్లాత్స్108 అంబులెన్స్‌లో అందుబాటులో వున్నాయికనుక 108 సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గండూరి యాదగిరి,108 సిబ్బంది గండూరి సత్యనారాయణ,హృతిక్ పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ముందడుగు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 11**

ప్రజల కోరిక – మా సంకల్పం అంటూ గ్రామ ప్రజలు ఆలయ నిర్మాణానికి ముందుకు వస్తున్నారు. నార్కట్‌పల్లి పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న దసరా గుడి ప్రాంగణంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కోరిక మేరకు ఆలయం నిర్మించాలని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు నిర్ణయం తీసుకున్నారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన 100 13 అడుగుల స్థలాన్ని కేటాయించేందుకు ఆర్టీసీ అధికారుల నుండి అనుమతులు కల్పించాలని కోరుతూ నార్కట్‌పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ కుల సంఘాల నాయకులు కలిసి బుధవారం నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంను ఆయన నివాసంలోమర్యాదపూర్వకంగా



కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని గౌరవించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. నార్కట్‌పల్లి అభివృద్ధితో పాటు ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఆలయం నిర్మాణానికి అవసరమైన అనుమతులు తీసుకు రావడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**కట్టంగూర్, మార్చి 11, ప్రభాతవార్త,**



లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో కట్టంగూర్ మండలంలోని ఈదులూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాతలు గంజి నీలకంఠస్వామి – ధనలక్ష్మి దంపతుల సహకారంతో సుమారు రూ.25 వేల విలువ చేసే స్కూల్ బ్యాగులను 70 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అంబటి అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సమాజంలోని దాతలు విద్యారంగానికి సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఈటి ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంభు లింగారెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్లు, సభ్యులు తవిడబోయిన నరసింహా, బొడ్డుపల్లి వెంకన్న, జిల్లా ఉపేందర్, శ్యామల, తుకారాం పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శ్రీదేవి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయండి

## ఎంజియూ విద్యార్థి నాయకులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి ॥** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా హాస్టల్ కాలేజ్ వసతులు అకాడమిక్ మరియు పరిపాలన అంశాలపై పూర్తిగా విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయ నూతన రిజిస్టర్ గా నియమితులైన ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డిని ఎంజియూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు కోరారు. బుధవారం మాత్మ గాంధీ విశ్వవిద్యాలయం నూతన రిజిస్టర్ గా నియమితులైన ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు నియామకం పట్ల శుభాకాంక్షలు తెలిపి విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు



చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అన్ని కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు అందించేందుకు పూర్తి కృషి చేస్తామని అన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు అనిల్ కుమార్, కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షుడు శరత్, సంపత్, శైలజ, రజిత, అనుషా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 12** నార్కట్‌పల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్లు మరియు విద్యుత్ వైర్లు మార్పిడి (షిఫ్టింగ్) పనులు చేపట్టనున్నందున నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నార్కట్‌పల్లి టౌన్ ఫీడర్, అంగడి మార్కెట్ నుండి పోలీస్ స్టేషన్ వైపు, 11 కె.వి, మాండ్ర ఫీడర్ ( మాండ్ర గ్రామం మరియు వ్యవసాయ కనెక్షన్లు), 11కేవీ ఎం.యాదవల్లి ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అదేవిధంగా మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నార్కట్‌పల్లి ఎక్స్‌ప్రెస్ ఫీడర్ పరిధిలో, అంగడి మార్కెట్ నుండి కామినేని వైపు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు వెల్లడించారు. రోడ్డు విస్తరణ పనుల భాగంగా రహదారి ఇరువైపులా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు మరియు విద్యుత్ వైర్లను మార్పిడి చేయాల్సి ఉండటంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కావున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని టీజీఎస్పీడీసీఎల్ నార్కట్‌పల్లి ఏఈ (ఆపరేషన్) కె. చంద్రశేఖర్ రావు కోరారు.

# కుమ్మర సంఘం మండల సర్వసభ్య సమావేశం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 11**

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ( టి ఆర్ కె ఎస్ ) ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 13వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. నార్కట్‌పల్లి పట్టణంలోని జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలకు ఈ సమావేశం జరగనున్నట్లు మండల శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, నార్కట్‌పల్లి టౌన్ అధ్యక్షులు రాధారపు దేవయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు కూడా హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో మొల్ల జయంతి వేడుకలను నిర్వహించడంతో పాటు మండల భవన నిర్మాణానికి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల కుమ్మర సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందచేత

**చిట్యాల, మార్చి 11, ప్రభాతవార్త** తమ చిన్ననాటి స్నేహితుడు పీక మధు జ్ఞాపకార్థంగా 2014-15 బ్యాచ్ మిత్ర ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాన్లు, పెన్నులు, కంబాక్స్‌లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్రె మధు, మేడి రాకేష్, పీక సాయి, శివాజీ, రాకేష్, సురేష్, నవీన్, వేణు, మహేష్,



దుర్గ, వినయ్, గణేష్ పాల్గొన్నారు. పీక మధు కుటుంబ సభ్యులు, పీక సత్యనారాయణ తదితరులు ఉన్నారు.





# పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా

## : తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



**చిట్యాల, మార్చ్ 11, ప్రభాతవార్త** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందజేస్తానని తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు అమిత్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలకు పెయింటింగ్ అవసరమని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కోసం డైనింగ్ హాల్ నిర్మాణం అవసరమని తెలిపారు. పాఠశాలలో అటెండర్ పోస్టు ఖాళీగా ఉన్నందున దానిని భర్తీ చేయాలని, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ ఒకరు అవసరమని వివరించారు. దీనిపై స్పందించిన అమిత్ రెడ్డి పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అమిత్ రెడ్డిని కలిసిన వారిలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్, ఎన్. సైదులు, డి. కుసుమ, నవీన్ పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే విజయం సాధ్యం : మేడి హరికృష్ణ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి ॥** విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో కష్టపడి చదివితేనే జీవితంలో విజయం సాధించగలరని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ అన్నారు. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆసరా సంస్థ ఆధ్వర్యంలో వార్షిక పరీక్షలకు అవసరమైన సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. నరసింహాతో కలిసి మేడి హరికృష్ణ విద్యార్థులకు పరీక్షల సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలకమైన దశ అని, ఈ సమయంలో క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రతిరోజూ క్రమబద్ధంగా చదివితే విజయాన్ని అందుకోవచ్చని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు మరియు ఇతర వ్యర్థ అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలను పాటిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. అలాగే పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల అభివృద్ధికి సామాజిక సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నరేష్ పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా ఆసరా సంస్థ మంచి సేవ చేస్తున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, గ్రామ యువకులు చిరుమర్తి వేణు, కల్లపల్లి గోపాల్, బొడిగె గిరి, ఎలుక నవీన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





# నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సర్వసభ్య సమావేశం

## ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ వి చంద్రశేఖర్



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు, స్వయం సహాయక మహిళ సంఘాలకు ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రుణ పంపిణీలో చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. నల్గొండ పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తున్నప్పటికీ లబ్ధిదారుడు ముందుగా బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మించుకోవలసి ఉన్నందున, లబ్ధిదారులు పేదవారైనందున బేస్మెంట్ వరకు నిర్మించుకునేందుకు తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ విషయంలో డిసిసి బ్యాంక్ మేనేజర్లు చొరవ చూపించాలని కోరారు. ఇందిర మహిళ శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, ఇందులో భాగంగా వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చినట్లయితే ఎక్కువమంది గ్రూప్ సభ్యులు రుణ సౌకర్యం పొంది లాభ పడేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని, అంతేకాక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. నల్గొండ జిల్లాలో దాన్యంతో పాటు, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండించడం జరుగుతున్నదని, అందువల్ల ఆయా అనువైన ప్రదేశాలలో కోల్డ్ స్టోరేజ్ లు, ఆహార ఉత్పత్తులు నిల్వ ఉంచుకునేందుకు ఉండే అవకాశాలను పరిశీలించి వారికి రుణ సౌకర్యం అందించాలని, డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో స్థలాలను గుర్తించి గోడౌన్ నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రబీ దాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పిఏసిఎస్ ల ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలుకు సంబంధిత సొసైటీలు ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ చెప్పారు. అంతకుముందు నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శంకర్రావు మాట్లాడుతూ.. 1917లో ప్రారంభమైన నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 108 సొసైటీలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని, 1000 కోట్ల అభివృద్ధిని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన డిపాజిట్లు, రుణాలు, రైతులకు, గృహ నిర్మాణానికి, విద్యార్ణాలు, వ్యక్తిగత రుణాలు, తదితర రంగాలలో ఇచ్చిన రుణాలు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, యాదాద్రి, భువనగిరి జిల్లా, సూర్యాపేట డిసిఒలు రమణ, ప్రవీణ్, డిసిసి బ్యాంకు డిడిఎం తదితరులున్నారు.




# నాగార్జున ప్రభుత్వ కళాశాలలో పేపర్ క్రాఫ్ట్ పై వర్క్‌షాపు

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 11, ప్రభాత వార్త:**




జాతీయ గ్రీన్ కార్ప్స్ సూచనల మేరకు ఎన్‌జి కాలేజ్, నల్గొండలో ఏకో క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పేపర్ క్రాఫ్ట్ వర్క్‌షాప్ నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణంపై బాధ్యతాభావాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ప్రకృతి సంపదలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వ్యర్థ పదార్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చే కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఏకో క్లబ్ కన్వీనర్ వి. శిరీష మాట్లాడుతూ.. పేపర్ క్రాఫ్ట్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పాత వార్తాపత్రికలు, మ్యాగజీన్లు మరియు ఉపయోగించని కాగితాలను ఉపయోగించి అందమైన అలంకరణ వస్తువులు, పూలు, గోడ అలంకరణలు తయారు చేయవచ్చని తెలిపారు. ఈ విధంగా పేపర్ క్రాఫ్ట్ ద్వారా రెడ్యూస్, రీయూజ్ , రీసైకిల్ భావనను విద్యార్థులు ఆచరణలో పెట్టవచ్చని చెప్పారు. ఇది విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని వివరించారు. రాష్ట్ర ఎన్జిసి ప్రాజెక్ట్ లీడర్ రాజశేఖర్, జిల్లా ఎన్జిసి కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని విద్యార్థులను పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పరంగి రవి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మునుస్వామి, డాక్టర్ బత్తిని నాగరాజు, డాక్టర్ వెల్దండి శ్రీధర్, ఈకో క్లబ్ సభ్యులు కె. శివరాణి, డాక్టర్ పి. సిద్ధేశ్ గౌడ్, డాక్టర్ డి. కృష్ణ, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం

జిల్లాలో నేర నియంత్రణకు ప్రత్యేక దృష్టి సాధించాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ డైల్ 100కు వెంటనే స్పందించి

బాధితులకు త్వరిత సేవలు అందించాలి

జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సమర్థవంతంగా అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు.




**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. మార్చి 11** బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న నేరాల పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టుల ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చేపడుతున్న చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలకు పోలీసులు వెంటనే స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా డైల్ 100 కు వచ్చే కాల్స్‌పై వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల విశ్వాసం పెంపొందేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పోలీసు సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాటి నియంత్రణకు సమగ్ర చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు మరింత పెంచాలని సూచిస్తూ, నేరాల గుర్తింపు మరియు విచారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పో షి స్తు న్నా యం ని తెలిపారు. పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారికి నాణ్యమైన, సత్వర పోలీసు సేవలు అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు మరియు ప్రజలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే అక్రమ గంజాయి రవాణా, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా, ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే మహిళలు, చిన్నారులు తదితర బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకువచ్చిందని ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్‌ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సిబ్బందికి ఆదేశం



**నల్గొండ రూరల్ ఫిబ్రవరి 11, ప్రభాత వార్త:** నల్గొండ రూరల్ మండలంలోని ఎస్ఎల్బిసి మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ లోని గదులను వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించి విద్యార్థులను వంట బాగుందా? మెను ప్రతిరోజు అమలు చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమీపంలో పాన్, గుట్కా షాపులు కనిపించడంతో పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో పాన్, గుట్కా షాపులు లేకుండా చూడాలని డిఎస్పి కి సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ అధికారి విజయేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణు గోపాల్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు సన్మానం.

## ముఖ్య అతిథిగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి.

**దేవరకొండ, మార్చి 11,ప్రభాత వార్త :** బుధవారం రోజు సాయి శివ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశ సభలో ఇటీవల జరిగిన దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన కౌన్సిలర్లను మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, రాష్ట్ర ప్రజలు మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు కచ్చితంగా తెలంగాణ గడ్డమీద గులాబీ జెండా ఎగరవేసి అసలైన ప్రజా పాలన, స్వర్ణయుగం ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్‌సీ వెంటనే ప్రకటించాలి

**మోత్కూర్, మార్చి 11, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ఇకపై వాయిదా వేయకుండా వెంటనే అమలు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి అన్నారు. మోత్కూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. అక్టోబర్ 2023లో నియమించిన పీఆర్‌సీ కమిటీ గడువు ఈ నెల 31తో ముగియనుండగా, దానిని మళ్లీ పొడిగించే యత్నాలు చేయకుండా వెంటనే నివేదికను స్వీకరించి కొత్త పీఆర్‌సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వానికంటే మెరుగైన ఫిట్‌మెంట్ ఇవ్వాలని ఉపాధ్యాయులు ఆశిస్తున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను తక్షణమే రద్దు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఆకునూరి మురళి కమిటీ



నివేదికను అమలు చేస్తూ కేవలం మండల కేంద్రాల్లోనే కాకుండా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మోత్కూర్ ఉన్నత పాఠశాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే ప్రైవేట్ పాఠశాలల నుంచి కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మారపు వెంకటయ్య పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవాలి

**రామన్నపేట, మార్చి 11 ప్రభాతవార్త**

చేనేత వృత్తిలో పూటగడవక అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూలు రంగుల ధరలు పెరిగి నేసిన బట్టలు అమ్మకాలు లేక పొద్దంతా పనిచేసినా పూటగడవక అప్పులపాలై చేనేత కార్మికులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని అన్నారు. నూలు రంగులపైనే కాదు నేసిన బట్టలపై కూడ జీ.ఎస్టీపేరుతో పన్నులు వేసి చేనేత పరిశ్రమను మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని, చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా, సంవత్సరంన్నర గడిచినా




అమలుకు నోచుకోలేదని, చనిపోయిన చేనేత కుటుంబాలకు ఏండ్లు గడచిన ఎక్స్ గ్రేషియా బాధిత కుటుంబాలకు అందడంలేదని విమర్శించ్చారు. మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ముషం సత్యనారాయణ, ముషం శ్రీనివాసు, ఎలగందుల అంబాదాసు, కూరపాటి బిక్షపతి, ముషం చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**అడ్డగూడూరు, మార్చి11 ప్రభాతవార్త:**



పార్టీ ఫిరాయింపు అంశంపై అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఉందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని 2024లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ బీ ఫారం మీద ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని అన్నారు. అలాగే స్టేషన్ ఘనపూర్ నుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరి, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తన కుమార్తె కడియం కావ్యను వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయించి, కాంగ్రెస్ కండువా వేసుకొని ప్రచారం చేశారని తెలిపారు. ఇలాంటి చర్యలపై పార్టీ ఫిరాయింపుల చట్టం కింద చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగబద్ధంగా ఫిర్యాదు చేసి అన్ని రకాల ఆధారాలు సమర్పించినప్పటికీ, వారు పార్టీ మారలేదని క్లీన్ చీట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని మహేంద్రనాథ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల సంక్షేమం కంటే పార్టీ ఫిరాయింపుల మీదే ఎక్కువ ఆసక్తి ఉందని విమర్శించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకుని, మిగిలిన నిధులను ఢిల్లీకి పంపడానికే పరిమితమైందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

**భువనగిరి రూరల్ మార్చి 11 ప్రభాతవార్త**

భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారు లుగా, ఉపాధ్యాయులుగావివిధ పాత్రలు పోషించి ఎంతో చక్కని ప్రతిభ కనపర్చి అతిథులను ఆకర్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిధి గా గ్రామసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ హాజరై స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనపరిచారని మీరు పోషించిన ఈ పాత్రలు భవిష్యత్తులో నిజం చేసుకునే విదంగా క్రమశిక్షణతో కష్ట పడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులకు జ్ఞాపికాలను అందించి పాఠశాలకు ఎల్లవేళలా తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు



అందిస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సామజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తీ నరేందర్ ,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, తితిలీది చైర్మన్ వరిగంటి రమ్య, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి ్మ, బీట్కూరి మహేష్, వరిగంటి మానస, షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ పురోగతికి మహిళలే శక్తి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజులలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. జిల్లాలో మహిళల అభివృద్ధి, భద్రత, సాధికారత కోసం అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు విద్యా



అవకాశాలు, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, పౌర సరఫరాల అధికారి రోజారాణి, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రతిభ కనబరచిన మహిళలను ఘనంగా సత్కరించి అభినందించారు.




# అగ్ని ప్రమాదాల నివారణ పట్ల అవగాహన పెంచుకోవాలి

**రామన్నపేట, మార్చి 11 ప్రభాతవార్త**




గ్రామాలలో, ఇళ్ళలో ఆకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి. మధుసూదన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను క్షుణ్ణంగా వివరించారు. ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తే పాటించవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ డి. రామ నర్సయ్య, పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జెవియన్ఎస్ మణి, ఫైర్ సిబ్బంది మీర్జా షఫీ బేగ్, మహేశ్వరం పాండు, డి.గోపాల్, బి. ఇంద్రయ్య, ఆర్. సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు మురళి, రషీద్, మల్లేష్, శ్రీనివాస్, అలీమ్, మహాలక్ష్మి ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలి

**మోత్కూర్, మార్చి 11 ప్రభాతవార్త:**



త్వరలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష ్యంతో కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే అత్యధిక మంది విద్యార్థులు చదువుతున్న మోత్కూర్ పాఠశాల మంచి ఫలితాలు సాధించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణతో చదివితే మంచి మార్కులు సాధించడం సాధ్యమవుతుందని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు కూడా తమ పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దబ్బేటి శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య ఉపాధి పై ఎన్ ఎస్ఎస్ వాలంటీర్ల సర్వే

**మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త**

చదువు మానేసి, ఉపాధి దొరకని వారి వివరాలపై కే ఎన్ ఎం డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సర్వే చేపట్టారు. ఎన్ ఎస్ ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం అధికారిక విద్య సాధారణ ఉపాధి కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 విద్యార్థులు మిర్యాలగూడ మండల పరిధిలోని గూడూరు, కిష్టాపురం గ్రామాలలో సర్వే నిర్వహించారు. సర్వే లో భాగంగా విద్యకు దూరంగా ఉండి ఉపాధి లేనటువంటి యువత వివరాలు అందుకు కారణాలు అడిగి నమోదు చేశారు. ఇందుకు ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు సేకరించినట్లు



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి, ఐ క్యూ ఎ సీ కోఆర్డినేటర్ నాగరాజు, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ నరేష్, నాగరేఖా రాణి, ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్ స్వప్న పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ అందరి బాధ్యత సూపర్వైజర్ నజీమా బేగం

**మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త**

బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని అంగన్వాడీ సూపర్ వైజర్ నజీమా బేగం అన్నారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ ఆర్.మమత ఆదేశానుసారం బుధవారం పట్టణం లోని గాంధీ నగర్ సెక్టార్ షాబు నగర్ పాఠశాలలో బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహం భ్రూణ హత్యలు చేపట్టకూడదని, ఆడపిల్ల వద్దనుకుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఊయలలో ఉంచాలి అన్నారు. సామజిక మధ్యమాల్లో అపరిచితులకు దూరంగా ఉండాలని, బెదిరింపులకు పాల్పడితే 100 కు కాల్ చేసి రక్షణ పొందాలన్నారు.



అనంతరం సేవ్ ద గర్ల్ చైల్డ్ పై వ్యాసరచన పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వీరయ్య, ఉపాధ్యాయులు కల్పన, జ్యోతి, లక్ష్మీ ్మ బాయ్, పిడి మనోహరి, జ్యోతి, నాగయ్య ,నరేందర్ , విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త**

ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి ( ఎస్ ఎస్ సీ) పరీక్షలకు పకడ్బంధి ఏర్పాట్లు చేశామని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతు వేదికలో ఇన్విజిలేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దన్నారు. పరీక్ష కేంద్రం నిర్వాహకులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. సెల్ ఫోన్ సహఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. విద్యార్థులు ఒక పరీక్ష అయిపోయిన తర్వాత మరో పరీక్ష కోసం పాఠశాలకు వెళ్లి సంసిద్ధులు అయ్యేటట్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోని అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్



అధికారి యూసుఫ్,డి సి ఈ బి సెక్రటరీ కొమ్ము శ్రీనివాస్, మండల విద్యాధికారులు ధీరావత్ ధర్మానాయక్, లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, వెంకన్న, వరలక్ష్మి ్మ, ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, తావుర్యా, తిరుపతి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాజిద్ అలీ, దస్తగిరి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే మిర్యాలగూడకు ప్రత్యేక గుర్తింపు

**మిర్యాలగూడ,మార్చి 11 ప్రభాతవార్త**

జాతీయస్థాయిలో పద్య నాటక,సాంఘిక నాటిక, నందిని అవార్డ్స్ 2026 తో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే మిర్యాలగూడకు ప్రత్యేక గుర్తింపు లభించిందని పారిశ్రామికవేత్తలు రంగా రవికుమార్, రంగా శ్రీధర్ లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్,మిర్యాలగూడసాంస్కృతిక కళా కేంద్రం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు, నృత్యోత్సవాలు మూడవరోజు(బుధవారం) ప్రముఖ పారిశ్రామికవేత్తలు రంగా రవికుమార్, రంగా శ్రీధర్, లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. నాటక నాటికల పోటీల కోసం విశేషం కృషి చేస్తున్న తడకమళ్ళ రామచంద్రరావు, పులి కృష్ణమూర్తి శర్మలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కలలను నేటి తరానికి అందించాలంటే వారు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. నాటికల అనంతరం నటీనటులకు.. నిర్వాహకులకు పారితోషకంతో పాటు షీల్డు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రదర్శించిన సాంఘిక నాటికలు పద్య నాటికలు ఖిఖిత్యాగశీలి దధీచి మహర్షిఖిఖి పద్య నాటకం టి.బి.ఆర్.



ఆర్ట్స్, హైద్రాబాద్,ఖిఖిభక్త ప్రహ్లాదఖిఖి పద్య నాటిక నవకాంత్రి కల్చరల్ అసోసియేషన్, హైద్రాబాద్,ఉరిఖిఖి సాంఘిక నాటిక వెలగలేరు థియేటర్ ఆర్ట్స్, వెలగలేరు, ఖిఖివేదాంతంఖిఖి సాంఘిక నాటిక శ్రీ షిర్డిసాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్, అనకాపల్లి, ఖిఖితితీక్షఖిఖి సాంఘిక నాటిక బి.వి.కె. క్రియేషన్స్, కాకినాడ వారి నాటక, నాటికలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీ ్మనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష ్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పాటల పోటీల కరపత్రం ఆవిష్కరణ

**మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త**

మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటక పోటీలలో భాగంగా నేడు జాతీయస్థాయి పాటల పోటీలను శైలజ, ప్రతాప్, కందుకూరి సుదర్శన్, సత్యనారాయణ కన్వీనర్స్ గా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలంగాణ నాటక సమాజాల అధ్యక్షులు తడకమళ్ల రామచంద్రయ్య, అధ్యక్షులు రామావతారం లక్ష్మీ ్మనారాయణ శర్మ,పులి కృష్ణమూర్తి తెలిపారు. ఈ పాటల పోటీలలో విజేతలైన వారికి మొదటి బహుమతి ఐదు వేలు, రెండవ బహుమతి 4000, మూడవ బహుమతి 3000 తో పాటు కన్సోలేషన్ సర్టిఫికెట్ మెమెంటోలు అందజేయడం జరుగుతుందన్నారు. బుధవారం పాటలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య, కళాకారులు ఎల్లయ్య సరస్వతి,శ్రీనివాస్ సోమేష్ లు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త



## స్వపరి పాలన దినోత్సవ వేడుకలు



**మాడుగులపల్లి, మార్చి 11ప్రభాతవార్త**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చర్లగూడెం విద్యార్థులుబుధవారం,పాఠశాల ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులు గా, మారి స్వపరి పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు మద్దిరాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు,పాఠశాలల్లో ప్రభుత్వ పాలన ఎలా సాగుతుందో విద్యార్థులకు తెలిసేలా, అవగాహనా కల్పించడం కొరకు, ఒక్క రోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులు గా, ఎంఈఓ గా, డిఈఓ గా,జిల్లా కలెక్టర్ గా వ్యవహారించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మమత, విద్యార్థిని, విద్యార్థులున్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ, మార్చి 11. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో బుధవారం పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్) ఉపాధి హామీ పథకం కింద ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించడంతో పాటు కొత్తపేటలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన కొండూరు బిక్షం ఇల్లు విద్యుత్ ఘాతంతో కాలిపోవడంతో బాధ్యత కుటుంబాన్ని సందర్శించి వారిని పరామర్శించి తక్షణసాయంగా 10,000 ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా వచ్చే నష్టపరహారాన్ని వెంటనే అందించాలని అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకటేశ్వరరావు, పిఆర్ ఏ ఈ వరలక్ష్మి ్మ, రుద్రారం సర్పంచ్ షేక్ భాను బేగం, మాజీ ఎంపీటీసీ ఆవుల రజిత దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొడ్డు మల్లయ్య, ఉప సర్పంచ్ చిమ్మట జ్యోతి, పంచాయతీ కార్యదర్శి బంటు సైదులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**..మిర్యాలగూడ,మార్చి 11 ప్రభాతవార్త**



దామరచర్ల మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వీర్లపాలెం లో విద్యార్థులు బు ధవారం ఘనంగా స్వపరి పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ హోదాలలో పాత్రలను పోషించారు డి ఈ ఓ గా రేణుశ్రీ, మండల విద్యాధికారి గా కోటేశ్వరరావు హెడ్మాస్టర్ గా తేజస్విని తమ తమ విధులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదా, గ్రామ సర్పంచ్ నేనావత్ శ్రావణి, ఉపాధ్యాయ బృందం శంకర్, రాంప్రసాద్, జానయ్య, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో శత శాతం ఫలితాలు సాధించాలి

### మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి

**నేరేడుచర్ల మార్చి 11 ప్రభాత వార్త** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు పదవ తరగతిలో శత శాతం ఫలితాలు సాధించాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, బుధవారం స్థాని కపిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల లో పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకునిర్వహించినవీడ్కోలుసమావేశం లో పరీక్షా సామగ్రి కిట్ లను మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి తో కలసి పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని సక్రమంగా విద్యనుభ్యశించి ఉజ్వల భవిష్యత్తును ఏర్పరచుకోవాలని కోరారు, పదవ తరగతి సర్టిఫికెట్ భవిష్యత్తుకు నాంది అని ఉత్తమ మార్కులు సాధించి భవిష్యత్తుకు బాటలు ఏర్పరచుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో



వార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్,ఏఏపిసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి, అలక శ్రవణ్ కుమార్ రెడ్డి పాఠశాలప్రధానోపాధ్యాయులు బట్టు మధు ,ఉపాధ్యా యులు ఎం సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, శౌరి వెంకటేశ్వర రావు, నరసింహారావు, మాధవి ,నాగమణి ,ఎన్వి హఫ్రాన్, భానుమతి ,బికోజి, వెంకట్ రెడ్డి, రామ్మూర్తి ,బాలు ,జానయ్య, ఎం యాదగిరి ,నగేష్ ,వినోద్ ,లాల్ సాహెబ్ ,సరస్వతి ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# పెంచికల్ దిన్న రహదారిని డబుల్ రోడ్డు గా నిర్మించాలి

**నేరేడుచర్ల మార్చి 11 ప్రభాతవార్త**



నేరేడుచర్ల పెంచికల్ దిన్న ప్రత్యేక పంచాయతీ రహదారిని డబల్ రోడ్డు గా మార్చి నిర్మించాలని మంత్రి ఉత్తమ్ ను పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్ బుధవారంకోరారు. గతంలోనే మంత్రి చొరవతో డబుల్ రోడ్డు గా మంజూరు కాగా కొందరు అడ్డు పడటంతో తిరిగి సింగిల్ రోడ్డు గానే మారడంతో దాసారం నుండి నేరేడుచర్ల వరకు వచ్చే భారీ వాహనదారులకు, ఇతర వాహనాలకు ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిందని ప్రజల అవసరాన్ని గుర్తించి డబుల్ రోడ్డు గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెంచికల్ దిన నుండి ఫతేపురం వరకు ఉన్న లింకు రోడ్డును పూర్తి చేసి రెండు గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పెంచికల్ దిన లోని గత 50 సంవత్సరాలుగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లేక గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదని స్టాఫ్ నర్స్ పోస్టును కల్పించి వెంటనే నియామకం జరపాలని, చుట్టుపక్క గ్రామాలకు ఉపయోగపడేలా ఉన్న పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని నూతన భవన నిర్మాణాన్ని చేపట్టి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మంత్రికి విజ్ఞాపన పత్రం ఇచ్చినప్పటికీ నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఇప్పటికైనా మొదటి ప్రాధాన్యతలో సమస్యల పరిష్కారానికి మంత్రి చొరవ చూపాలని కోరారు.

# ఎదుర్కోళ్ళ మహోత్సవం

**మేళ్ళచెర్వు మార్చి 11 ప్రభాతవార్త:**

స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయములో బుధవారం 28వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల 3వ రోజు కార్యక్రమాలలో భాగంగా లక్షకుంకుమార్చన, ఎదుర్కోళ్ళమహోత్సవం, సుధర్శన హవనము, హనుమతావాహనసేవలు, శ్రీవిష్ణుసహస్రనామ పారాయణ ములు, సహస్ర నామ కుంకుమార్చనలు, పంచామృత అభిషేక ములు, మంగళహారతులు, దైవనామస్మరణ భజనలు, నిత్యపూర్ణాహుతి,మ్ గుడిసేవలు, విశేషఅర్చనలు, ఆరాధనలు, వేదపండితుల మంత్రోచ్ఛ రణలతో, మేళతాళములతో, మంగళ వాయిద్యములతో, గోవింద నామ స్మరణతో, అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్స్వామివారికిమేళ తాళములతో జైశ్రీమన్నారాయణ నామస్మరణతో ఆఖండస్వాగతంపలికారు. ఈ కార్యక్రమాలలో రామానుజ దాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వర రావు, శ్రీకుమారి, మునగాల



రామమోహనరావు, అరుణ, కాచవరపు బాబురావు, నిర్మల, నందనముడి శ్రీనివాసరావు, అనురాధ, శ్రీరామ్, ముడుంబై వెంకటక్రిష్ణమాచార్యులు, రంగనాధాచార్యులు, మధుసూధనాచార్యులు, రంగారాజ బట్టర్స్వామి, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతో పాటుశ్రీశ్రీశ్రీ చిన్నజీయర్స్వామివారి శిష్యబృంధం వెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**గరిడేపల్లి, మార్చి 11, ప్రభాతవార్త :** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గానుగబండ గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య, మండల పశు వైద్యధికారి డాక్టర్ బి. రవి నాయక్ లు కోరారు. మండలం లోని గానుగబండ గ్రామం లో బుధవారం ఉచిత మెగా పశువైద్య శిబిరంతో పాటు గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య ప్రారంభించారు. పశు వైద్య శిబిరాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో 45 గేదెలకు, పది ఆవులకు సాధారణ వ్యాధులకు చికిత్సతో పాటు గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స అందించారు. 40 దూడలకి నట్టలమందు త్రాపించడం జరిగింది. అదేవిధంగా 150 గేదెలకు గాలికుంటు టీకాల ను వేశారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ దుగ్యాల లింగయ్య , సిబ్బంది ఉపేందర్, జవహర్ లాల్ నెహ్రూ, గోపాల మిత్రులు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, మైత్రి సిబ్బంది గోపి, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్ల మార్చి 11 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు, విద్యార్థినీ విద్యార్థులు నిజమైన తహసిల్దారుగా మండల విద్యాధికారిగా, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులుగా రాజకీయ నాయకులుగా పలు రకాల బాధ్యతలను ఒక్కరోజు విధులను నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందమల్ల వెంకన్న మాట్లాడుతూ ఒక్కరోజు విధులు నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు మీ పాత్రలను భవిష్యత్తులో వారి జీవితంలో ఒక కలగానే ఉండిపోకుండా నిజంగా నెరవేర్చుకునేలా ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పొన్నం రవికుమార్ మలిగిరెడ్డి అలివేలమ్మ పాల్గొన్నారు






# వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 11, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోని 5, 11, 19 వార్డులలో బుధ వారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి మురికి కాలువలు శుభ్రం చేయడంతో పాటు చెత్తను తొలగించా రు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఎరగాని సుష్మ, పులిచింతల వెంకటరెడ్డి, వల్లపుదాసు కృష్ణ గౌడ్, శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, వార్డ్ ఆఫీసర్లు అశోక్, గోపి కృష్ణ, సత్యనారాయణ, కార్యాల య,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ టి యు ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 11,ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, 25 వ వార్డ్ కౌన్సిలర్ కోతిసంపత్ రెడ్డి లను స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు) నాయకులు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్ టి యు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రజా ప్రతినిధు లు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంధం వెంకటేశ్వ ర్లు, పాలూరి అంజయ్య రాష్ట్ర నాయకు లు కె వి సత్యనారాయణ, రామిశెట్టి శ్రీనివాసరావు, అత్తి వెంకటేశ్వర్లు, నాయ కులు నేలపట్ల సత్యనారాయణ, కీత శ్రీనివాసరావు, మీసాల నరసింహారావు, సిహెచ్ రాజేష్, నందిపాటి సైదులు, కర్నె వెంకటేశ్వరరావు, పెండెం రాంబాబు, చేపూరి నరసింహా రావు, జానకి రెడ్డి, బుడిగ గోవిందయ్య, మీసాల వెంకట రమణ, వలిశెట్టి రాణి, పిట్టల నాగేశ్వర రావు, కళింగ రెడ్డి, మాభాష, మస్తాన్, బాలబోయిన నరేష్, బాలు నాయక్, ఎలుగూరి గోవిందు, జయరాం, శ్రీనివా సకుమార్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**హుజూర్ నగర్ రూరల్ ,మార్చి 11 , ప్రభాతవార్త** విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఎంఈఓ సైదా నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వ ఉన్నతాధి కారులుగా, ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతులు బోధించారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి శ్రీనివాస్, పాఠశాల ఏఏపిసి చైర్మన్ సైదాబీ ,ధనలక్ష్మి , నజియా, చందు, ఇందిరాల జ్యోతి, సిఆర్పి సైదులు, బ్రహ్మం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ అనురాగ్ జయంతి

**మోటకొండూర్, మార్చి 11 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబా టులో ఉండి మెరుగైన వైద్య చికిత్స అందిం చాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్యులు , సిబ్బంది రోజు వస్తున్నారా లేదా అని అటెండన్స్ రిజిస్ట ర్ ను పరిశీలించారు. ఆసుపత్రి లో ఎంత మంది వైద్య సిబ్బంది పని చేస్తున్నారని, ఇంకా ఏమైనా వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజు ఓ.పి కి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని ,వాళ్ళకి ఏమైనా టెస్టులు అవసర మైతే ఇక్కడ ల్యాబ్ లోచేస్తున్నారా, బయటకుపంపిస్తున్నారా అని తెలుసుకు న్నారు.ల్యాబ్ లో రెగ్యులర్ గా ఏ ఏ టెస్టులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నా రు.పేషెంట్లకి సరిపడా మందులు అందు బాటులోఉన్నాయా, ఉంటే పేషెంట్లకి ఏ ఏ మెడిసిన్స్ ఇస్తున్నారనిమందుల స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేస్తున్నా రా లేదా అని రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగు లతో కలెక్టర్ మాట్లడు తూ, ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారా అని పేషెంట్ ని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి కి చెకప్ కోసం వచ్చిన



గర్భిణి స్త్రీ లతో కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులర్ గా వచ్చి చెకప్ చేయించుకోవా లని అన్నారు.ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టితేనే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యం గా ఉంటా రని తెలిపారు.తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీల న మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మండల



తహసిల్దార్ కార్యాల య పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారు లతో మాట్లడారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్



సూచించారు. భవనం నిర్మాణం పూర్తి కావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందో వివరా లను అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు సౌకర్య వంతంగా ఉండే విధంగా కార్యా లయ భవనం నిర్మిం చాల్సి న అవసరం ఉందని ఆయన తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, పనులను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పర్యవేక్షిం చాలని అధికారులను ఆదేశించారు.తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం పూర్తయితే మండలంలోని ప్రజల కు రెవెన్యూ సంబం ధిత సేవలు మరింత సులభంగా అందు బాటు లోకి వస్తాయని కలెక్టర్ అన్నారు. భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువు లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం పీ డీ వో ఇందిర, తాసిల్దార్ రాజేంద్ర ప్రసాద్, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ మహేష్, పంచాయతీ సెక్రటరీ మహేష్, వైద్య సిబ్బంది నరసింహ, శ్రీనివాస్, అంజుమ్, రజిత, సురేష్, సైదులు,సందీప్, జయమ్మ పాల్గొన్నారు.

# ఆరో వార్డు ప్రత్యేక అధికారుల పాలనలో ఉందా...?

## నిద్రావస్థలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు

**ఆలేరు, మార్చి 11, (ప్రభాతవార్త):**

ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని 6వ వార్డు బహదూర్‌పేట్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సర్వే నంబర్ 71లో 64 మంది లబ్ధిదారులకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇండ్ల పట్టాల నివేశ స్థలాలు పంపిణీ చేశారు. అయితే అప్పటి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కేవలం పేపర్‌పై మాత్రమే లేఅవుట్ తయారు చేసి లబ్ధిదారులకు కేవలం పట్టాలు అందజేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు స్థలాల్లో 75 గజాల మేర హద్దులు ఏర్పాటు చేసి, స్పష్టమైన లేఅవుట్ ఇవ్వాలని పలుమార్లు లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలకు తిరిగి వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని




లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.. ఇటీవల 64 మంది లబ్ధిదారులతో ఒక వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటు చేశారు. అయితే సర్వే నంబర్ ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, ఎవరి ఇష్టానుసారం వారు బౌండరీలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పరస్పర వివాదాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. దీంతో కొంతమంది లబ్ధిదారులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ తమ డబ్బులను వృథా చేసుకుంటున్నామని వారు వాపోయారు. అధికారులు మాత్రం ఈ సమస్యను నిమ్మకు నీరెత్తినట్టు పట్టించుకోవట్లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది 313 కుటుంబాలకు గాను ఇంటి, పన్ను 14 లక్షల 50వేల రూపాయలు, నల్ల పన్ను 245 నల్ల



కలెక్షన్లకు 11 లక్షల ఇరవై ఒక్క వెయ్యి నీటి పన్ను రికార్డ్ స్థాయిలో వసూలు చేస్తున్నారు, చెత్త పన్ను 313 కుటుంబాలకు నెలకు 15,650 / రూపాయలు పన్నులు వసూలు చేస్తున్నారు కానీ, సమస్యలను గాలికి వదిలేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. 6వ వార్డు బహదూర్‌పేట్ ప్రాంతంలో అధికారులు ఉన్నట్టా లేనట్టా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు హద్దురాలను నాటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు బలంగా కోరుతున్నారు. తహసీల్దార్ వి. ఆంజనేయులు... త్వరలోనే హద్దురాలను ఏర్పాటుచేసి లబ్ధిదారులకు న్యాయం చేస్తానని తెలిపారు.... కుండే సంపత్. బి ఆర్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్... మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ ఇంతవరకు హద్దురాలను చూపించకపోవడం అధికారుల నిర్లక్ష్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం విజయవంతం

**రాజాపేట, ప్రభాతవార్త** .కాల్వపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఇంజ లక్ష్మి ప్రారంభించారు . శిబిరంలో ఎదకురాని ఎశువు లకు చారలు నిలవనివి గర్భకోష వాపు చీమువ్యాధులు కలిగిన పశువుల ను పరిరక్షించి వాటికి తగిన నివారణ చర్యలు డాక్టర్ భాస్కర్ చేపట్టారు. పశువును దూరాలకు గాలికుంటు సంబంధిత నివారణ టీకాలు ఇచ్చారు. రైతులకు పశుగ్రాహ సాగువాటి శుభకంపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలోఇంజ నరేష్ కాంగ్రెస్ నాయకులు దాసు వెంకటయ్య నవిన్ ఇంజ సాయి నాని రవీ పాల్గొన్నారు సింగారం గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. జరిగింది . డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాల న్నారు . గాలికుంటు వ్యాధి వలన ఆర్థికంగా నష్టపోతున్నారు,ఆవుల్లో గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి, మేత తినకపోవడం, జ్వరంతో బాధపడడం, చూడు గేదెలు,ఆవులు ఈడ్చుకుపోవడం,పనిచేసే ఎద్దులు, కోడెదూడలు పని చేసే సామర్ధం తగ్గిపోవడం జరుగుతుందని తెలిపారు

### పరీక్ష పాడ్స్, స్టేషనరీ పంపిణీ

**తుర్కపల్లి, మార్చి 11 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనక నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని 100 ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బాలమని ఉపాధ్యాయులు ,గ్రామస్తులు పలుగుల శిరీష, దుడక కరుణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు




### ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**తుర్కపల్లి ,మార్చి 11 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలన్నారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ఉపాధ్యాయులు మీనాదేవి ,ఎండి రజియా సుల్తానా, నీల రమేష్, ఏపిపిసి చైర్మన్ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు

### విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



**ఆలేరు, మార్చి 11,ప్రభాతవార్త**

: రాఘవాపురం గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు"గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమంలో భాగంగా పరీక్షలకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మమత సంతోష్ పాల్గొని విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు,ఇతర పరీక్షా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలా సిద్ధం కావాలో విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

### పురుషులలాగే మహిళలకు సమాన హక్కులు కల్పించాలి

**తుర్కపల్లి ,మార్చి 11 ప్రభాతవార్త**

పురుషులలాగే మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఇన్నర్ వీల్ భువనగిరి శాఖ అధ్యక్షురాలు లావణ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిలుపు ప్రమోట్ చేసిన స్వర భారతి రైతు నేస్తం, ఒంటరి మహిళల సమైక్య ఇన్నర్ వీల్ క్లబ్ వారు సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ,బాలికకు హక్కులు, న్యాయం జరిగేటట్లు కార్యాచరణ ఉండాలని అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ మహిళల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. జిల్లా బాలల రక్షణ కమిటీ చైర్పర్సన్ జయశ్రీ ,కమిటీ సభ్యులు మాట్లాడుతూ పిల్లలు మహిళలపై హింస అన్యాయం వివక్ష లేని సమాజానికై మనమంతా పనిచేయాలని అన్నారు. పిలుపు ప్రమోట్ చేసిన స్వర భారతి, రైతు నేస్తం, ఒంటరి మహిళల సమైక్య ప్రతినిధులు మాట్లాడుతూ సమాజం ప్రభుత్వం ప్రతి వ్యక్తి కలిసి లింగ సమానత్వం కోసం చర్యలు తీసుకోవాలని మహిళలకు విద్య ఉద్యోగం నాయకత్వంలో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. పిలుపు సంస్థ వ్యవస్థాపకుడు ఎం జనార్ధన్ మాట్లాడుతూ మహిళలను గౌరవించడం వారి కృషిని గుర్తించడం చాలా ముఖ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఒంటరి మహిళలైనా మల్కాపురం మరియమ్మను, పల్లెపహాడ్ సంధ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు చాడ కరుణాకర్ రెడ్డి, మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు అంజయ్య, పిలుపు సంస్థ సిబ్బంది, గ్రామీణ మహిళలు 70 మంది పాల్గొన్నారు

## గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

నూతనకల్... మార్చి 11 ప్రభాతవార్త..



. గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు బుధవారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో మూడు కోట్ల 18 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించి అనంతరం మాచినపల్లి గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి.ఎస్ 10 లక్షల నిధులతో మహిళ సమాఖ్య భవన నిర్మాణం శంకుస్థాపన చేసి కొత్త తండా లో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం శంకుస్థాపన చేశారు అనంతరం ఎర్ర పహాడ్ దిర్శన పెళ్లి గ్రామాల మధ్య జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు లింగంపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు యువతకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వల్ల గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతోందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి సర్పంచులు గూగుల్ కృష్ణా నాయక్ గూగుల్ కోటేష్ బానోత్ శీను పాండవుల లింగన్న జటంగి నాగలక్ష ్మ గణేష్ రామ సహాయం మమత అనూప్ రెడ్డి దీప్తి శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు కాసోజ్ మదనాచారి ఉప్పుల పాపయ్య బంటు బద్రి రవి గణేష్ అంజయ్య పసుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## చట్టాలపై అవగాహనతోనే భవిష్యత్ భద్రం

జాజిరెడ్డిగూడెం మార్చి 11 (ప్రభాత వార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అర్వపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు చట్టాలు, సైబర్ భద్రత మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అర్వపల్లి ఎస్సై సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సైదులు మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్ పౌరులని, సమాజంలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేరాలకు పాల్పడితే చట్టపరమైన శిక్షలు తప్పవని తెలిపారు. తోటి విద్యార్థుల పట్ల స్నేహభావంతో మెలిగి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇంటర్నెట్‌ను జ్ఞానం కోసం వినియోగించుకోవాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో ఆన్‌లైన్‌లో పంచుకోవద్దని హెచ్చరించారు. అలా చేస్తే సైబర్ మోసాలకు గురయ్యే



అవకాశం ఉందని తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని, వేధింపులు ఎదురైతే వెంటనే 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ప్రయాణించి సురక్షి తంగా గమ్యస్థానానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## పశువులకు గాలికుంట్ల వ్యాధి నివారణ టీకాలు

తిరుమలగిరి మార్చి 11 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో పాడిపశువులకు మరియు దూడలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బోయపల్లి క్రిష్ణయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులందరూ పశువులకు ఈ టీకాలు వేయించడం వల్ల పశువులు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. ఈ అవకాశాన్ని తాటిపాముల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా 125 గేదెలకు దూడలకు మరియు 85 తెల్ల పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయిని కృష్ణ, బండి రమేష్, చెవిటి సోమయ్య లు మరియు పశు వైద్య సిబ్బంది ఎం స్వప్న లైవ్ స్టాక్ అసిస్టెంట్ రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సమావేశం



తిరుమలగిరి మార్చి 11 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లో 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీశ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన ఎగ్జామినేషన్ కిట్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

తిరుమలగిరి మార్చి 11 ప్రభాతవార్త.



విద్యార్థినీ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష ్యంగా స్వపరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలని నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు కె. అశోక్ రెడ్డి తెలిపారు. ఎంపీపీ ఎస్ తిరుమలగిరి లో బుధవారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర ్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలని ఏర్పరచుకొని బాగా చదువుకోవాలని ఆయన కోరారు. వివిధ వేషధారణలో అలరించిన విద్యార్థినీ విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్. కవిత , కె. సత్యనారాయణ రెడ్డి , ఎన్. వెంకట్రామ నర్సయ్య , బి. సౌమ్యాబాయి , టి. గిరి , టి. రవీందర్ , కె. వేణు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం మార్చి 11 (ప్రభాత వార్త):



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా అర్వపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ 6వ వార్డులోని వాటర్ ట్యాంకులు, డ్రైనేజీ కాలువలకు బ్లీచింగ్ పౌడర్ మరియు సున్నం చల్లే కార్యక్రమాన్ని సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్ ముదిరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్ బైరాబోయిన సైదులు, వార్డు సభ్యులు మామిడి మల్లేష్, లింగంపల్లి యశోద పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరాబోయిన మహారాజు, లింగంపల్లి సైదులు, సాయిని శేఖర్, కోప్పోజు వెంకన్న, కట్టెల రాజు, మల్లెబోయిన యాదగిరి, సాయిని ఉప్పలయ్య, తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బింగి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి సురేష్, మున్సిపల్ సిబ్బంది సాయిని యాగందం, నర్సయ్య, శ్రీరాములు, లింగయ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

..సూర్యాపేట టౌన్, మార్చి 11, ప్రభాతవార్త:



పెరిగిన వంట గ్యాస్ ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సూర్యాపేట హోటల్ అసోసియేషన్ సభ్యులు మనిగారడీ రమేష్ శెట్టి., మెంబెర్ పానుగంటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ లో ఏర్పాటుచేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న వంట గ్యాస్ ధరలను నియంత్రించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరో కొద్దిరోజులు పోతే వంట గ్యాస్ కూడా దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హోటలను నమ్ముకొని జీవిస్తున్న మాకు వంట గ్యాస్ ధరలు పెరగడంతో ఆర్థిక భారం మీద పడి కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందన్నారు .వంట గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతుండడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అల్పాహారం మీల్స్ ధరలను పెంచడం జరిగిందని, ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు మురళీకృష్ణ పరమేష్ రవ్వ సాంబయ్య,ప్రవీణ్, నరేందర్ రెడ్డి, అన్వర్ బాబా, మొరిశెట్టి రాము, లక్ష ్మణ్, నరేష్,.సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలి

జాజిరెడ్డిగూడెం మార్చి 11 (ప్రభాత వార్త):

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా తప్పనిసరిగా పాటించాలని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చాకలిగూడెంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడిక మట్టిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రపరిచారు. గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవిందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఏఎన్ఎం గిరిజ, వార్డు సభ్యులు గంట రవి, తవిటి సైదులు, ముధావత్ తనేష్, ఆశా కార్యకర్తలు శైలజ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు ప్రజలను భాగస్వామ్యం చేయాలి

**సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్.**

.చివ్వెంల, మార్చి 11 (ప్రభాత వార్త)

:ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా చివ్వెంల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉండ్రుగొండ గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఏడు సోలార్ సీసీ కెమెరాలను సూర్యాపేట డీఎస్పీ వి. ప్రసన్నకుమార్ ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలను భాగస్వామ్యం చేయడం లక్ష ్యంగా జిల్లాలో 'అరైవ్ అలైవ్' అనే రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షి తంగా తిరిగి ఇంటికి చేరుకునేలా ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండల పరిధిలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని,



ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారులు ఉండడంతో నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే సైబర్ నేరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ జి. రాజశేఖర్, ఎస్సై మహేష్ కుమార్, ఎస్సై కనకరత్నం, గ్రామ సర్పంచ్, అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక యువత పాల్గొన్నారు.

## పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం ధర్నా

**గుండాల ఎంపీపీ కార్యాలయం ముందు లబ్ధిదారులతో ఆందోళ**

గుండాల, మార్చి 11 (ప్రభాత వార్త)

గత మూడున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు ఐదు లక్షల కొత్త పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గుండాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరీలో తీవ్ర నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అనేకమంది వృద్ధులు, వికలాంగులు, వితంతు మహిళలు పింఛన్లకు అర్హత కలిగి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం వాటిని మంజూరు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిరక్ష్యాన్ని వీడి వెంటనే కొత్త పింఛన్లను



జాప్యం చేయకుండా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాబోయే శాసనసభ సమావేశాల్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై చర్చించి వాటిని అమలు చేయాలని కోరారు. వికలాంగులకు రూ.6 వేలు, వృద్ధులకు రూ.4వేల కు పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ధర్నా అనంతరం మండల అభివృద్ధి అధికారి చండీరాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రు, గాదరి రమేష్, మంగమ్మ, సోమలక్ష్మి ్మ, ఎల్లమ్మ, సత్తమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదివి అభివృద్ధిలోకి రావాలి

బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త:

పదవ తరగతి విద్యార్థులు లక్ష ్యంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మొగ్దుంపల్లి సర్పంచ్ శిగ నరేష్ అన్నారు. బీబీనగర్ మండలంలోని మొగ్దుంపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ శిగ నరేష్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదవడానికి పదవ తరగతి ప్రామాణికమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికలు రచించుకొని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యనే అన్నిటికీ మూలమని విద్యతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టికార బోజనం అందించాలని ఇలాంటి అవగతవకలు జరిగినా సహించేది లేదని అన్నారు. ఎమ్మెల్యే కుమ్భభ అనిల్ కుమార్ రెడ్డి ప్రజా



పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామంలోని సమస్యలన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఉప సర్పంచ్ శెట్టి సోని వార్డు సభ్యులు ఎంజాల వెంకటేష్ ఎర్ర ప్రసన్న మట్ట గోపికృష్ణ శేఖర్ రెడ్డి గోరుకంటి శంకర్ బాలకృష్ణ సాధం రాధిక నర్సింగరావు బండారు సురేష్ నాయకులు బొక్క రాంబాయి శిగ గీత ఎర్ర లక్షి ్మ మట్ట బాలమణి పద్మ మానస తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయికి మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

తిరుమలగిరి మార్చి 11 ప్రభాతవార్త.

తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ జిల్లా స్థాయిలో జరిగిన యునైటెడ్ నేషన్స్ సెలెక్షన్స్ లో మోడల్ స్కూల్ విద్యార్థి జె. భార్గవ్ ఎంపిక అయ్యారు. 24 స్కూల్స్ పాల్గొనగా అందులో నుంచి 10 మంది విద్యార్థులు స్టేట్ కి ఎంపికయ్యారు వీరికి జిల్లా విద్యా అధికారి చేతుల మీదుగా బహుమతి అందజేశారు. రాష్ట్ర స్థాయిలో సెలక్ట్ అయిన విద్యార్థులు వారితో పాటు వివిధ రాష్ట్రాల్లో సెలెక్ట్ విద్యార్థులు స్విజర్లాండ్ లోని జెనీవా లో గల ఐక్య రాజ్యా సమితి లో పాల్గొనడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ తెలియజేశారు. వీరితో పాటు వైస్ ప్రిన్సిపల్ క్రాంతి, ఎకనామిక్స్ లెక్చరర్ ప్రభాకర్ పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు.




## హోటల్లో శానిటేషన్లు తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

తిరుమలగిరి మార్చి 11 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలి లో ప్రజాపాలన ప్రగతి ప్రణామములు 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం నాడు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 5వార్డులో బావర్చి హోటల్ ఏడవ వార్డులో సురభి హోటల్ ఫుడ్ క్వాలిటీని మున్సిపల్ చైర్పర్సన్ సంకపల్లి రఘునందన్ రెడ్డి పరిశీలించారు హోటల్స్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు శానిటేషన్ ఎప్పటికపుడు శుభ్రం చేయించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రరావు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్ వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ పత్తి పురం త్రిశూల్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## పట్టణ అభివృద్ధి పై ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలి

**మున్సిపల్ కమిషనర్ రామలింగం**

భువనగిరి రూరల్ మార్చి 11 (ప్రభాత వార్త)



మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి పురపాలక సంఘం పరిధి లోని .9, 13, 29, 31వ వార్డులలో సమస్యలే పరిష్కరించడమే అధ్యాయంగా స్థానిక వార్డు సభ్యులు బొంతల నర్సింగ్ రావు, గుర్రాల సంతోష శ్రీనివాస్, సుమయ తబస్సుం షఫిక్ అహ్మద్, అధికారులు మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం పట్టణంలోని హోటల్స్ లలో తనిఖీలు నిర్వహించి హోటల్స్ యొక్క నిర్వహణను ఏ విధంగా చేయుచున్నారు వంట గదులను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత గురించి తగు సూచనలు చేశారు.

## అర్చక, పురోహితులు సమిష్టిగా ఉండాలి



మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త

అర్చకులు, పురోహితులు సమిష్టిగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవడంతోపాటు ఆధ్యాత్మిక అభివృద్ధికి, సామాజిక జీవన విధాన పరిరక్షణకు కృషి చేయాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మిర్యాలగూడ నియోజకవర్గ బ్రాహ్మణ పురోహిత అర్చక సేవా సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షులు పులి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వాసుదేవశర్మ మాట్లాడారు. పంచాంగ జ్యోతిష్యంపై ప్రజలకు వివరించాలని కోరారు. అర్చకుల సమస్యలను దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బ్రాహ్మణ అఫీషియస్ నాన్ అఫీషియల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాయప్రోలు మురళీకృష్ణ శర్మ, మిర్యాలగూడ అర్చక పురోహిత సేవా సమాఖ్య అధ్యక్షులు రాధాకృష్ణ శర్మ, ఉపాధ్యక్షులు రయ్యాల ఫణి కుమార్ చార్యులు, చిట్యాల శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, చెన్నూరు వేణుగోపాలరావు, పెండ్యాల హనుమంతరావు, ప్రముఖ వేద పండితులు సూలూరి శివ సుబ్రహ్మణ్యం, కనకదుర్గ దేవాలయ ప్రధాన అర్చకులు తెంపెల్లి శంభు ప్రసాద్ శర్మ తదితరులు ఉన్నారు.

## గరిడేపల్లి పాఠశాలను పరిశీలించిన నోడల్ టీం

గరిడేపల్లి, మార్చి 11, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన గరిడేపల్లి లోని ప్రాథమిక పాఠశాలను జిల్లా నోడల్ టీం బుధవారం పరిశీలించింది. జిల్లా వ్యాప్తంగా గుణాత్మక విద్య పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా పర్యవేక్షణ కమిటీ పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించారు. పాఠశాల లోని రికార్డ్స్, మధ్యాహ్న భోజనం, గ్రంధాలయం, ఫార్మేటివ్, సమ్మటివ్ పరీక్షా ఫలితాలు, సి సి ఈ రిపోర్ట్స్ వారు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వివిధ అంశాల వారీగా పాఠశాల పనితీరును నోడల్ టీం పరిశీలించిన అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చత్రునాయక్, నోడల్ టీం అధికారి కె గోపిరెడ్డి, నోడల్ సభ్యులు చారు గుండ్ల రాజశేఖర్, రఘునాయక్, ప్రధానోపాధ్యాయులు హైమావతి, ఉపాధ్యాయులు కిషోర్ బాబు, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో వైద్యాధికారిని నాగినికి సన్మానం

నేరేడుచర్ల మార్చి 11 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారిపున్నా నాగిని తో పాటు వైద్య సిబ్బందిని వాసవి , వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి, వనితా క్లబ్ ల అధ్యక్షులు నీలా రామ్మూర్తి, చారుగుండ్ల మల్లికాంబ లు మాట్లాడుతూ వైద్యురాలు నాగిని మంచి వైద్య సేవలుఅందిస్తున్నారని అందువల్లే ప్రజాదరణ పెరుగుతున్నదని సాధారణ ప్రసవాలు కూడా చేసి ప్రజల మన్ననలను పొందుతున్నారని ప్రశంసించారు.దేశానికి స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అయినా ఇంకా మహిళలు అవమానాలకు హత్యలకి గురవుతున్నారని ఇది చాలా బాధాకరమని ఈ పద్ధతి మారాలన్నారు. మహిళలు విద్యావేత్తలుగా వ్యాపారవేత్తలుగా రాజకీయాలలో క్రీడలలో అన్ని రంగాలలో వారిని ప్రోత్సహించి ముందుకు నడిపించినప్పుడే దేశం ప్రగతి పథంలో నడుస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో వాసవి, వనితా క్లబ్ ల ప్రధాన కార్యదర్శులు చెరుకు రాము, ఊర్మిళ కోశాధికారులు చారు గుండ్ల వెంకటేశ్వర్లు, జగన్ శివాని, వీరవెల్లి శ్రీలత, కవిత, కందిబండ శ్రీనివాస్, ఊటుకూరు నటరాజు, పారేపల్లి అశోక్ జూలూరు అశోక్, తాళ్లూరి శ్రీనివాస్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, నీల శ్రీనివాస్, చందా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ దీన్నేలో మోలిక వసతులు కల్పించడమే లక్ష్యం

నేరేడుచర్ల, మార్చి 11 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో మోలిక వసతులు కల్పించడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ నర్సింగ్ చిన్న సోములు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి మంజూరైన రూ. 3లక్షలతో బుధవారం గ్రామం లోని మూడవ వార్డులో డ్రైనేజీ పనులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడూ. రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని అన్నీ వార్డులను అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కందుల లలిత ప్రవీణ్, మాజీ సర్పంచ్ మర్రి నాగేశ్వరరావు, నాయకులు జ్యోతిబాబ, పెరుగు నాగరాజు, కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోంది

### ప్రజలు మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు.

### ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డ జగదీశ్ రెడ్డి , రవీంద్ర కుమార్.



**దేవరకొండ,మార్చి 11, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, చందంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సర్వయ్య తో పాటు వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జగదీశ్ రెడ్డి, రవీంద్ర కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను తామే చేశామంటూ చెప్పుకుంటూ కాంగ్రెస్ నేతలు రోజులు గడుపుతున్నారని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రుల అవినీతి విశ్వరూపం బయటపడిందని ఆరోపించారు, రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రదర్శిస్తుందని, ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించకుండా దళారులు, దోపిడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పదేళ్లపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నారని, కరోనా కాలంలో కూడా రైతులను ఆదుకున్నారని పేర్కొన్నారు, భారతదేశంలో అత్యధిక పంట ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించిన జిల్లాగా నల్లగొండ నిలిచిందని గుర్తు చేశారు. ప్రస్తుతం యూరియా, విద్యుత్, సాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు నిధుల విషయంలో మాట తప్పుతున్నారని, దేవుళ్ళపై ఓట్లు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఆయన పాలనలో రైతులకు స్వర్ణ యుగం నెలకొన్నదని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రెట్టింపు పెన్షన్లు, రైతుబంధు, దళిత బంధు, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు ఇలా అనేక కార్యక్రమాలను ప్రకటించి ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇప్పటికి కూలీలకు డబ్బులు, పంట బీమా, యువతకు రాజీవ్ యువ వికాసం ఇలా మొదలుకొని ఎన్నో హామీలు ఇచ్చి పూర్తిగా ప్రజలను మోసం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని, ఇప్పటికి ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వలేదని ప్రజలు గమనించాలని కోరారు. బడ్జెట్లో చెప్పిన మాటలకు విలువ లేకుండా పోయిందని, ఇప్పటికైనా బడ్జెట్ నైనా వాస్తవాలు ఆధారంగా రూపొందించాలని పేర్కొన్నారు. రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం అని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆ ధైర్య పడొద్దని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, వడ్త్యా రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, టీవీఎన్ రెడ్డి, దేవరకొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడే శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ జాతర

### ....కన్నుల పండుగగా మూడురోజులు ఉత్సవాలు



**చింతపల్లి మార్చి॥ప్రభాతవార్త:** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ 31వ జాతర ఉత్సవాలు నేటి నుండి ప్రారభం కానున్నాయి..గురువారం జాతర ప్రారంభం, శుక్రవారం బోనాలు, ఫలహారపు బండ్లు, వనవాసం, అన్నదానం,, శనివారం ముగింపు కార్య క్రమాలు మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను మనంగా నిర్వ హించేందుకు ఆలయ నిర్వాహకులు ఆలయాన్ని ముస్తాబుచేశారు. హైద్రాబాద్నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై చింతపల్లి నసర్లపల్లి గ్రామాల మధ్య రోడ్డు పక్కనే శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత ఆలయాన్ని సుమారు 42 ఏళ్ల క్రితం నిర్మించారు. అంతకుముందు ఇక్కడ చిన్న గుడి మాత్రమే ఉండేది. భక్తులు ఇచ్చిన విరాళాలతో అమ్మవారి విగ్రహాన్ని 24 ఏళ్ల క్రితం ప్రతిష్టించి ఆలయాన్ని నిర్మించారు. దేవాలయం రాష్ట్ర రహదారిపక్కనే ఉండటంతో మండల ప్రజలే కాకుండా ఇతర మండలాల ప్రజలు ఎంతో నమ్మకంతో అమ్మవారిని కొలుస్తారు. ఆలయ ప్రాంగణంలో నాగుల పుట్ట ఉన్నది. దీంతో అమ్మవారి దర్శనం అనంతరం పుట్టలో పాలు పోసి, గుడ్లు,పండ్లు పెట్టి నాగులకు పూజలు నిర్వహిస్తారు. భక్తులు ప్రతి ఆది, శుక్రవారాల్లో ముడుపులు కట్టి కోర్కెలు కోరుకుంటారు. కోరిన కోర్కెలు తీరగానే అమ్మవారికి పూజలు జరిపి కందూర్లు చేస్తారు. రహదారిపై వచ్చిపోయే భక్తులో ఆలయం ఎల్లప్పుడూ సందడిగా ఉంటుంది. నూతన వాహనాలు కొనుగోలు చేసినవారు ఇక్కడ పూజలు చేయిస్తుంటారు. జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేసవి కాలం భక్తులకు ఇలాంటి అవసరం కలగకుండా వారి సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తునట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం, ఉత్సవాలను భక్తుల విరాళాలతో ఏటా ఘనంగా నిర్వహించుకోవడం విశేషం. ఉత్సవాల సందర్భంగా భజనలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పీఠాధిపతులతు దున్న ఇద్దయ్య, కురుమిద్దె జంగయ్య, పర్వతనంద స్వాములు, బాలయ్య, రాములు ప్రతిష్టించిన ఈ శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ పూజలను పూజారి గండికోట చంద్రశేఖర్ ప్రతినిత్యంనిర్వహిస్తుంటారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. మార్చి 11 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీమీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీమీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిల కించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈకార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విత్తన జాగ్రత్తలపై రైతులకు అవగాహన

చింతలపాలెం (ప్రభాతవార్త) మార్చి 11: వానాకాలంలో పంటలు పండించే రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కెవికే గడ్డిపల్లి కీటక శాస్త్రవేత్త ఆదర్శ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ, ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పత్తి, మిరప, వరి పంటలలో సమగ్ర సస్య రక్షణ, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. రానున్న వర్షాకాలంలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసే క్రమములో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నకిలీ విత్తనాలు వాటి యొక్క దుష్ప్రభావాలు గురించి వివరించటం జరిగింది. తదుపరి మట్టి పరీక్షలు చేసిన కొందరు రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి శశాంక్, విస్తరణ అధికారులు భవన్, భవాని మరియు రైతులు పాల్గొనటం జరిగింది



## దేశాభివృద్ధికి 2027 జనాభా లెక్కలు కీలకం

**అధికారులు బాధ్యతగా పనిచేయాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 11 (ప్రభాత వార్త) :

2027లో నిర్వహించనున్న జనాభా లెక్కలు దేశాభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కీలకమని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. అధికారులు పూర్తి అవగాహనతో క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన-2027ను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ మరియు గృహాల గణన మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహిస్తారని చెప్పారు. రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలకు అవసరమైన గణాంకాలు జనాభా లెక్కల ద్వారా లభిస్తాయని తెలిపారు. ఈసారి దేశంలో తొలిసారిగా జనాభా గణనను డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల ద్వారా గణన ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.ప్రజలు తమ వివరాలను



తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణ పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల, మరుగుదొడ్లు, వంటగది వంటి అంశాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సమాధానాలు సేకరిస్తారని తెలిపారు.సీపీఓ కిషన్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణనను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం జనాభా గణాంక అధికారులు యువేందర్ బాబు, రవీంద్ర నాయక్ అధికారులు కు గణన బ్లాకుల విభజన, గణన ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ ఆర్డీవోలు వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసు, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఎంపిడిఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జనన గణనకు భారీ యంత్రాంగం




**1910 బ్లాకుల్లో, 2.59 లక్షల కుటుంబాలపై**

**సమగ్ర గణాంక సేకర**

**మూడు విడతల్లో సిబ్బందికి శిక్షణ.**

**మే 9 నుంచి ఫీల్డ్‌లో గణన ప్రారంభం**

**ఏర్పాట్లు పూర్తి చేయిస్తున్నజిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనన గణన కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ స్థాయిలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సన్నాహాలు పూర్తి చేస్తున్నారు .జిల్లాలో గణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది నియామకాలను పూర్తి చేసి, శిక్షణ కార్యక్రమాలను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 1910 బ్లాకుల్లో 2,59,872 కుటుంబాల నుంచి గణాంకాలు సేకరించనున్నారు. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 427 గ్రామపంచాయతీల పరిధిలో 15 28 బ్లాకుల్లో, 2,13,431 కుటుంబాల నుంచి, ఆరు మున్సిపాలిటీ పరిధిలో 382 బ్లాకులుగా గుర్తించి 46వేల 441 కుటుంబాలనుంచి జనాభా వివరాలు, కుటుంబ నిర్మాణం, సామాజిక-ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని నమోదు చేయనున్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సిబ్బందికి మూడు విడతల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



ఈనెల 15, 16, 17 తేదీల్లో జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ,24, 25 తేదీల్లో సాంకేతిక సహాయకులకు శిక్షణ,28, 29, 30 తేదీల్లో ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.ఈ శిక్షణలో గణాంకాల సేకరణ విధానం, డిజిటల్ నమోదు విధానం, ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించనున్నారు.మే 9 నుంచి జూన్ 9 వరకు జనన గణన లెక్కింపు కార్యక్రమం కొనసాగనుంది. ఈ కాలంలో ఫీల్డ్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబాల వివరాలను నమోదు చేస్తారు.జిల్లాలో గణన ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచిస్తున్నారు.

### మండలాల్లో ఇలా కొనసాగనున్న జనన గణన సర్వే..

.తుర్కపల్లి మండలంలో 86 బ్లాక్ లో గుర్తించి10,778 కుటుంబాల నుంచి,రాజాపేట మండలంలో 88 బ్లాక్లను గుర్తించి13,288 కుటుంబాల నుంచి,ఆలేరు మండలంలో 60 బ్లాకులను గుర్తించి9,076 కుటుంబాల నుంచి,మోటకొండూరు మండలంలో 63 బ్లాకులను గుర్తించి8,630 కుటుంబాల నుంచి,యాదగిరిగుట్ట మండలంలో 86 బ్లాకులను గుర్తించి10,783 కుటుంబాల నుంచి,భువనగిరి మండలంలో 118 బ్లాకులను గుర్తించి15,689 కుటుంబాల నుంచి,బొమ్మలరామారం మండలంలో 85 బ్లాక్ ల గుర్తించి11,299 కుటుంబాల నుంచి,బీబీనగర్ మండలంలో 118 బ్లాకులను గుర్తించి,15,898 కుటుంబాల నుంచి,పో చంపల్లి మండలంలో 75 బ్లాక్ లను గుర్తించి10,743 కుటుంబాల నుంచి,న ారాయణపూర్ మండలంలో 105 బ్లాక్ లను గుర్తించి15,413 కుటుంబాల నుంచి,చౌటుప్పల్ మండలంలో 102 బ్లాక్ లను గుర్తించి14,563 కుటుంబాల నుంచి,రామన్నపేట మండలంలో 127 బ్లాకులను గుర్తించి18,340 కుటుంబాల నుంచి, వలిగొండ మండ లంలో 155 బ్లాకులను గుర్తించి20,952 కుట ుంబాల నుంచి,ఆత్మకూరు మండలంలో 71 బ్లాకులను గుర్తించి10,548 కుటుంబాల నుంచి,మోత్కూర్ మండలంలో 42 బ్లాక్ ల గుర్తించి5,669 కుటుంబాల నుంచి,అడ్డగూడూర్ మండలంలో 70 బ్లాకులను గుర్తించి10,292 కుటుంబాల నుంచి,గుండాల మండలంలో 75 బ్లాకులను గుర్తించి11,470 కుటుంబాల నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గణాంకాలు గతంలో సేకరించారు వీటిని ప్రమాణికంగా తీసుకొని జనాభా గణన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

### మున్సిపాలిటీల పరిధిలో ఇలా

..భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 130 బ్లాకులను గుర్తించి15,497 కుటుంబాల నుంచి,పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 38 బ్లాకులను గుర్తించి5,682 కుటుంబాల నుంచి,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 88 బ్లాకులను గుర్తించి9,344 కుటుంబాల నుంచి,మోత్కూరు మున్సిపాలిటీలో 47 బ్లాక్ ల ను గుర్తించి 5748 కుటుంబాల నుంచి, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 38 బ్లాక్ ల ను గుర్తించి 4956 కుటుంబాల నుంచి ,ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 41 బ్లాక్ లో గుర్తించి 52 14 కుటుంబాల నుంచి గణాంకాలు సేకరించనున్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూర్ ఎం మార్చి 11 ప్రభాతవార్త.**

గ్రామాలలో రైతులు పశువులకు గాలికుంటు వ్యాధులు వ్యాపిచకుండా తగిన నివారణలు పాటించాలని సర్పంచ్ బీసీ ధనలక్ష్మి శ్రీ చందర్ గౌడ్ తెలిపారు బుధవారం నాడు మండల కేంద్రంలో పశువైద్యశాల పశువులకు గాలికుంటు టీకాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని రైతులకు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యాధికారి సంతోష్ కుమార్ ఉపసర్పంచ్ పశువైద్య సిబ్బంది స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆవరణలో మొక్కలు నాటిన చైర్మన్

**తిరుమలగిరి మార్చి 11 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలి లో ప్రజాపాలన ప్రగతి ప్రణామములు 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ ఆఫీసులోని చెట్లను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి మరియు తిరుమలగిరి మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రరావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్ మరియు వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాత వార్త, మార్చి 11:**



అనుముల మండలం నాయ ుడుపాలెం గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వివిధ హోదాలలో అలరించారు. అనంతరం విద్యా ర్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో చర్మారెడ్డిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, నాయుడుపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సులోచన, ఉపాధ్యాయులు సౌజన్య, అంగన్వాడీ టీచర్ నాగమల్లిక, సి ఆర్ పి శ్రీనివాస్, హరివర్ధన్, దేవిక, పిచ్చమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలల భద్రత పై అవగాహన

**నాగారం మార్చి 11 ప్రభాతవార్త.**




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పోలీస్ భరోసా ఆద్వర్యం లో నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట కస్తూరి బా పాఠశాలలో మహిళ భద్రత పై విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలు తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు వాడడం వలన కలిగే అనర్థాలను గురించి తప్పక తెలుసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ చిరంజీవి ఎస్ వో షరీన్ బేగం పోలీస్ కానిస్టేబుల్స్ రవీందర్ నాగయ్య పాఠశాల ఉపాధ్యాయునీలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలి

## జిల్లా ఎస్పీ కె నరసిం హ

మునగాల ,మార్చి 11 , ప్రభాతవార్త :

నేర రహిత సమాజ నిర్మాణానికి యువతతో పాటు ప్రతి ఒక్కరు తమ తోడ్పాటును అందించాలని జిల్లా ఎస్పీ కె నరసింహా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన నేరాల నివారణ పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహా మాట్లాడుతూ నేర రహిత సమాజ నిర్మాణం తో పాటు మహిళ భద్రత , సైబర్ మోసాల పట్ల , పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని,అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరా లా పాలు కావద్దని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో




చిక్కుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరాలతో పాటు ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాల నీ, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాల నీ ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నార నీ వాహనదారులు జాగ్రత్తలు పాటించి తప్పుడు మార్గం లో వాహనాలు నడపవద్ద నీ, రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలు నిలపవద్ద నీ, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలని , సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆకుపాముల గ్రామ సమీపంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని ఆయన అన్నారు . మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అని ఆయన అన్నారు . మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంద నీ. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయనీ, మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయని మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ విలాస కవి వసుంధర రాజు, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇతర ఎస్సైలు రవీందర్, ఏడుకొండలు, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, గ్రామ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనుల నిమిత్తం పర్మిషన్...చేసేది ఇసుక వ్యాపారం...

రాజాపేట మార్చి 11 ప్రభాతవా

సీసీ రోడ్ల పేరుమీద పర్మిషన్ తీసుకొని ఇసుక మాఫియా దందా కొనసాగుతున్నది. చల్లూరు గ్రామంలో అక్రమంగా ప్రభుత్వ నిర్మాణాల నిమిత్తం పర్మిషన్లు తీసుకుని పక్క మండలాలకు తరలిస్తున్నట్లు గ్రామస్తులు సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ గా మారినది. ఊరు బయటికి తరలిస్తున్న ఇసుక మాఫియాకు సహకరిస్తున్నది ఎవరు? అని ప్రశ్నించడం మొదలుపెట్టారు. దీనికి ఉప సర్పంచ్ పాత్ర ఎంత ?సర్పంచ్ పాత్ర ఎంత? ఎందుకంటే సిసి రోడ్డు, మహిళా భవనము, అంగన్వాడి భవనము నిర్మాణం కోసం ఇసుక పర్మిషన్లు తెచ్చి బయటకు ఇసుక తరలిస్తున్నారు. సీసీ రోడ్ల పేరు మీద యాదగిరిగుట్ట మండలం మల్లాపురంకు ఇసుక తరలించారు. బుధవారం ఉదయం 6:20కి. మల్లాపురం వైపు ట్రాక్టర్ వెళుతుంది. కాంగ్రెస్ నాయకుల అండదండలతో నడిపిస్తున్నారనిపిస్తుంది. ఇది ఇలాగే కొనసాగితే,మన గ్రామానికి,ఇల్లు కట్టుకోవడానికి కూడా ఇసుక కూడా దొరకదు. రైతులకు భూగర్భ జలాలు అడుగంటిపోయి వాటర్ స్టోరేజ్ పడిపోతుంది. ఇది మన అందరి గ్రామ సమస్య గ్రామ ప్రజలు ముందుకు వచ్చి ఈ సమస్యను పరిష్కరించాలి. ఒక ట్రాక్టర్ ఒకర్ల సంపాదిన చూసుకుంటే ఊరు నాశనం అయిపోతుంది. దీనికి బాధ్యులు ఎవరు? దీనిపై గ్రామసభలో చర్చించడం జరిగింది అయినా. పాలకవర్గంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాబట్టి గ్రామ సమస్యని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఈ సమస్యపై సీరియస్గా తీసుకొని పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

మోటకొండూర్, మార్చి 11, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం మార్చి 6, 2026 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కార్యక్రమమే ‘ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక’. 99 రోజుల పాటు యాక్షన్ ప్లాన్ అమలు లో భాగంగా మండల పరిధిలోని, అరిగెడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ల కాల నీలో బుధవారం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి డి శ్రీరాములు, ఎం పీ డీ వో ఇందిరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవు తుందని అన్నారు. ప్రజా పాలన లక్ష్యానికి అనుగుణం గా ప్రతి వీధిలో పారిశుధ్య పనులు నిరంతరం జరిగేలా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. గ్రామస్తులు తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్, మహేష్, హౌ సింగ్ ఏ ఈ కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, జామ్లా నాయక్, ఆరెగూడెం సర్పంచ్ పేర బోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్, వార్డు సభ్యులు,గ్రా మపంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నా రు.

## మానసిక ఒత్తిడికి లోనబకుండా పరీక్షలు రాయాలి.

ఆలేరు ,మార్చి 11, ప్రభాతవార్త :



పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా బోర్డు పరీక్షలు రాయాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు దుపటి వెంకటేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏకశిలా స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు ఈ టెస్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవకుండా, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఆత్మస్థైర్యంతో బోర్డు పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షల సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి సరైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. టాలెంట్ టెస్ట్లో మొదటి బహుమతి చంద శృతి కీర్తన (ఏకశిలా స్కూల్) రెండవ బహుమతి జె. సుదీక్ష, జీడిగారి అఖిల్, మూడవ బహుమతి ఎన్. శ్రీ చంద నకన్సోలేషన్ బహుమతులు జేఎంయేజ్ స్కూల్ తరపున శుభ్రతం, శ్రీ రామకృష్ణ విద్యాలయం తరపున ఎల్. కార్తీక్ చైతన్య గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్, సభ్యులు సాయిని కళ్యాణ్, పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ని సన్మానించిన నాయకులు



నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త

:మండలంలోని వల్లాపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన జిల్లా ఎస్పీ నరసింహను బుధవారం గ్రామ సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ గౌడ్, నాయకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా డిఎస్పి, సిఐలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో నైపుణ్యాబివృద్ధి పై శిక్షణ.



కోదాడ, మార్చి 11, ప్రభాతవార్త:

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ( టాస్క్ ) ఆధ్వర్యంలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ , రెండవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినులకు బుధవారం టాస్క్ నిపుణులు భాను ప్రదీప్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ తరగతులలో విద్యార్థి నులకు పైథాన్ ప్రోగ్రాం మీద అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో విద్యార్థినులు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడు మాత్రమే ఉన్నత ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, విభాగాధిపతి స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రశిక్షణ కార్యక్రమం :



రాజాపేట, మార్చి 11 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం 24 గంటల పాటు రాజపేట మండల అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఉట్కూరిఅశోక్ గౌడ్ ప్రారంభించి మాట్లాడుతూ కార్యకర్తలందరూ క్రమశిక్షణతో మెలుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం విఫలమైనందుకు వాటిని ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవరికి కష్టం వచ్చినా అండగా ఉండాలని దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దాసరి మల్లేశం పాల్గొని యువ కార్యకర్తలతో తనయొక్క అనుభవాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోయ మధు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, కాయితి బాలిరెడ్డి, కాసోజు సంపత్ మండల జనరల్ సెక్రెటరీ మెండు భగవాన్ రెడ్డి ప్రోగ్రాం కన్వీనర్ బూరుగు శేఖర్ రెడ్డి ఉప సర్పంచ్లు మార్కశివ బుడిగె కర్ణాకర్,బింగి శ్రీనివాసులు,దాచేపల్లి శ్రీను, ఉపాధ్యక్షులు బర్మా శ్రీశైలం,పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శెంకర్,బొంగొని నర్సి ములు, వార్డ్ మెంబర్లు, బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు అన్ని గ్రామాల కార్యకర్తలు మండల బాధ్యులు జిల్లా బాధ్యులు రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కృషి పట్టుదల ఉంటే జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగవచ్చు

**యాదగిరిగుట్ట మార్చి 11 (ప్రభాతవార్త ):**

జీవితంలో ఎదిగే విద్యార్థులకు క్రమశిక్షణ కృషి పట్టుదల ఉండాలని ఇవే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయని యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు గవ్వల రాములు అన్నారు. ఈ సందర్భంగా జెడ్‌పీహెచ్‌ఎస్ మల్లాపూర్‌లో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయంగా ఏర్పాటు చేసి, పదో తరగతి విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గవ్వల రాములు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి



భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలపై తమ అనుభూతులను జ్ఞాపకం చేసుకున్నారు. ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం తమ జీవితానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చివరగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి పదో తరగతి విద్యార్థులకు విజయవంతమైన భవిష్యత్తు కోసం ఆశీర్వాదాలు అందించారు. గ్రామ 4వ వార్డు సభ్యుడు కళ్యాం రాజు 10 తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందచేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల నిర్మాణం పూర్తయితే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి:

**యాదగిరిగుట్ట మార్చి 11 (ప్రభాతవార్త ):**

వైద్య కళాశాల పూర్తయితే జిల్లాలో వైద్య విద్యకు మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానం ఆధీనంలోని టెంపుల్ సిటీలో లో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం పరిశీలించారు. నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించి, అక్కడ చేపట్టాల్సిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు . వైద్య కళాశాల నిర్మాణ పనులు ఎప్పటి నుండి ప్రారంభించా రని , ప్రస్తుతం చేపడుతున్న ఏర్పాట్ల పనుల వివరాలను అధికారులు





కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వైద్య కళాశాల భవనానికి సంబంధించిన నమూనా మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు, వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. వైద్య కళాశాల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య కళాశాల పూర్తయితే జిల్లాలో వైద్య విద్యకు మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. పనులు ఎప్పుడూ ప్రారంభించారు. వైద్య కళాశాల బిల్డింగ్ నమూనా మ్యాప్ ను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం డి. ఈ. మరియు తహాశీల్దార్ గణేష్ నాయక్ వైటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**యాదగిరిగుట్ట మార్చి 11 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట మండలం లోని నిర్వహిస్తున్న ప్రత్యేక ఎస్ఐఆర్ లో భాగంగా ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లడుతూ పోలింగ్ కేంద్రం నెం. 145 ఇందిరా కాలనీ, యాదగిరిగుట్ట నందు ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ మ్యాపింగ్ పనులును పారిశీలించారు. ఓటర్ల వివరాలు ఖచ్చితంగా నమోదు కావడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక ఎస్ఐఆర్ సక్రమంగా రూపొందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చర్యలు



తీసుకోవా లని సంబంధిత అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. మ్యాపింగ్ త్వరగతిన పూర్తి చెయ్యలని అదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గణేష్ నాయక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

**యాదగిరిగుట్ట మార్చి 11 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం స్వామి అమ్మ వాళ్లకు విశేష కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఉదయం ఆల అర్చకులు పంచామృతాలతో అభిషేకించి పట్టువస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శుబాయమానంగా అలంకారం చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠాన్ని అదృష్టం చేసి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించే విధంగా ఆలయ సాంప్రదాయాలతో పూర్తి చేశారు. అలాగే ఆలయంలో స్వామి అమ్మ వాళ్లకు సువర్ణ పుష్పార్చనను నిర్వహించారు. అందంగా అలంకరించిన స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు అలాగే విష్ణు పుష్కరణలో భక్తులు పుణ్యస్నానలను ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు ఉప ప్రధానార్చకులు శ్రీధరాచార్యులు ముఖ్య అర్చకులు కిరణ్



కుమార్ ఆచార్యులు నరేష్ కుమార్ ఆచార్యులు గట్టు వెంకటాచార్యులు ఆలయ అధికారులు సీతారామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



**తుర్కపల్లి ,మార్చి 11 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో బుధవారం మెడిసిటి హాస్పిటల్ మేడ్చల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ డొనికెన రేణుక వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడిసిటీ హాస్పిటల్ వారి వైద్య సేవలను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు .ఈ సందర్భంగా గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, వార్డు సభ్యులు వంగ కరుణాకర్ రెడ్డి, సంపత్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్కే హుస్సేన్ చాడ మురళి రెడ్డి, నూకల మల్లేష్ ,నాంసాన్ యాదగిరి, తూటి కిష్టయ్య ,బూసి మల్లయ్య, మెడిసిటీ హాస్పిటల్ డాక్టర్ లలిత, డాక్టర్ చాందిని డాక్టర్ శ్రావణి ,డాక్టర్ మోనిక ఝాన్సీ ,ఫార్మసిస్ట్ కవిత, మార్కెటింగ్ సిబ్బంది రాఘవేందర్ రెడ్డి, సాయి కుమార్ పాల్గొన్నారు

# అంతరాయం లేని విద్యుత్తును అందించాలి :



**రాజపేట, మార్చి 11 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కోతలు ఎక్కువయ్యాయని దీనితో రైతులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అంతరాయం లేని విద్యుత్తును అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం రాజాపేట లోమండల కార్యదర్శి ఈటికల రామచంద్రం అధ్యక్షతన జరిగిన ముఖ్యమైన నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి విద్యుత్ సక్రమంగా అందక పంటలు ఎండిపోతున్నాయని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అంతరాయం లేని విద్యుత్తును అందించిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి ప్రయత్నం చేయడంలో విఫలమవుతుందని అన్నారు. అదేవిధంగా గృహోపకరణాలకు ఉపయోగించే విద్యుత్తులో కూడా అంతరాయం కలుగుతుందని దీనితో ప్రజలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతులు సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి పంట నష్టం జరిగే అవకాశం ఉందని విద్యుత్ పోయిన ప్రతిసారి వ్యవసాయ పోలాల వద్దకు వెళ్లి మోటార్లు వేయవలసిన దుస్థితి ఏర్పడుతుందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా చర్చించి అంతరాయం లేని విద్యుత్తును ప్రజలకు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేసవికాలం కావడంతో ఎండలు అనుకున్నంత స్థాయిలో ఎక్కువగా ఉన్నాయని ఇండ్లలో నివసించే జనాలకు వడదెబ్బ తగిలి అనారోగ్యాల బారిన పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంతరాయం లేని విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పబ్బోజు రాధమ్మ, కత్తుల నర్సిరెడ్డి, మీసాల నరసింహ, రఘుపతి జానీ, బచ్చలి జ్యోతి పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి మాజీ ప్రభుత్వ విప్ నివాళి

**తుర్కపల్లి మార్చి 11 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ భూక్య సుశీల తండ్రి మరణించడంతో ఆయన పార్థివ దేహానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళుల ర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ బిల్యా తండా సర్పంచ్ మోతీరాం నాయక్, నాంసాని సత్యనారాయణ, గుంటి శ్రీశైలం, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, మేకల బాలకృష్ణ, చెక్కల మల్లేష్ ,యాదగిరి, ఇస్మాయిల్, భాస్కర్, లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ అందజేత

చిట్యాల రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :



చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన గండమల్ల చంద్రయ్యఅంజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు గండమల్ల యాదగిరి విద్యార్థుల సౌకర్యార్థం రూ.13వేలతో కొనుగోలు చేసిన మైక్ సెట్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గోపగోని శ్రీనివాస్, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాతవార్త ఎఫెక్ట్

## గుండ్రాంపల్లిలో జాతీయ రహదారిపై వెలిగిన విద్యుద్దీపాలు

ప్రభాతవార్త కథనానికి స్పందించిన రహదారి గుత్తేదారు సంస్థ





**చిట్యాల రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జాతీయ రహదారిపై డివైడర్ మధ్యలో, రహదారికి ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డులో రహదారి గుత్తేదారు సంస్థ ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు గత 13 రోజులుగా వెలగక నిశీధిమయంగా మారింది. దీంతో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రోడ్డు దాటే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో వార్త దినపత్రికలో ఫిబ్రవరి 22వ తేదీన గుండ్రాంపల్లిలో జాతీయ రహదారిపై చీకట్లు తొలగించాలి అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి రహదారి గుత్తేదారు సంస్థ స్పందించి బుధవారం విద్యుద్దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు చేపట్టారు.

## శ్రీ ఎల్లమ్మ దేవస్థానం అభివృద్ధికి ఆర్థిక సహాయం

**: బొడ్డు గోపాల్ గౌడ్.**

దేవరకొండ, మార్చి 11,ప్రభాత వార్త :




నేరడిగొమ్ము మండలంలోని పందిరిగుండు తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ ఎల్లమ్మ దేవస్థానం అభివృద్ధి కోసం బొడ్డు గోపాల్ గౌడ్ రూ.50,000 విరాళాన్ని అందించారు.ఈ విరాళాన్ని ఆలయ కమిటీ పెద్దలు లక్ష్మణ్ నాయక్ బావోజీకి అందజేశారు.దేవస్థానం అభివృద్ధి పనులు మరింత వేగంగా సాగేందుకు ఈ సహాయం ఉపయోగపడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులుగా మారి... పాఠాలు బోధించి

### విద్యార్థుల చైతన్యానికే స్వపరిపాలన

**చిట్యాల రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ తెలిపారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 38మంది విద్యార్థులు ఒకరోజు పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణను విద్యార్థులే చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్గా బోగ ఆనంది, మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా కొత్త ప్రణీత్ కుమార్, జిల్లా కలెక్టర్గా భూతం రిషా కుమారి, డిప్యూటీ కలెక్టర్గా ఈరటి వర్షిత, జెడ్పీ చైర్పర్సన్గా గుజ్జ జ్యోతి, డీఈవోగా మెట్టు శివతేజ, డిప్యూటీ డీఈఓగా ఆకుల సుప్రీత్, ఎంఈఓగా కోడి ఇందు, ఎంపీడీవోగా లోడే దివ్యశ్రీ, ఎంపీవోగా లోడే కార్తీక్ బాధ్యతలు నిర్వహిస్తూ పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా కార్తీక్, ప్రణవి, సహస్ర, శ్రీరామ్, శ్రీకృష్ణప్రియ, రిచిత, అనుశ్రీ, పవిత్ర, శృతి, ప్రత్యూష, సారిక, కావ్య, మంజునాథ్, లక్ష్మీ ప్రసన్న, మోక్షజ్ఞ, ప్రతీక్, యశశ్రీ, అలీనా తరన్నుం, అజయ్ కుమార్, అరణ్యశ్రీ యాదవ్, నేహిత, ప్రేమ్ కుమార్, వీణ, అఖిల్ గౌడ్, ఆర్యన్ గౌడ్, దీపక్, శశిధర్ తదితరులు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయులను అనుకరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. వివిధ హోదాల్లో విద్యార్థులు విధులు నిర్వహించడం చూసిన తల్లిదండ్రులు మురిసిపోయారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయుల



ముందే ఉపాధ్యాయుల అవతారం ఎత్తిన విద్యార్థులు పాఠాలు బోధిస్తూ విశేషంగా మెప్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. రాజకీయ నాయకుల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాల్లో పాఠశాలకు చేరుకుని కార్యక్రమానికి మరింత ఆకర్షణను తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో మనోవికాసం, నాయకత్వ లక్షణాల పెంపొందనకు దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత బాధ్యతతో కూడుకున్నదో ఒకరోజు అనుభవంలో నేర్చుకున్నామని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమళ్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, సురోజు హర్షిని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ వేడుకలు...

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో ముస్లిం పాత్రికేయులకు అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. రంజాన్ మాసంలో సూర్యాస్తమయం తర్వాత ముస్లింలు తమ రోజా (ఉపవాసం) విరమించే భోజనాన్ని "ఇఫ్తార్" అని పోస్తారు. ఇది రోజంతా ఆకలి,



దప్పులతో గడిపిన తర్వాత తీసుకునే ప్రధాన ఆహారం సాధారణంగా ఖర్జూరాలు, నీటితో ఉపవాసం మొదలుపెట్టి, కుటుంబం, బంధు మిత్రులతో కలిసి ఇఫ్తార్ను ఆనందంగా జరుపుకుంటారు. ఈ రంజన్ మాసం మొత్తం రోజా ఉండే ముస్లిం సోదర,సోదరీమణులను ఆ అల్లా చల్లగా చూడాలని జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి కుడతాడి బాపూరావు, జిల్లా నాయకులు ఖాజాఖాన్ హుజరాబాద్ నియోజకవర్గం కార్యదర్శులు, ఏబూసి సంపత్, భూపతి సంతోష్, ఆరికెల్ల భానుచందర్, దొడ్డె రాజేంద్రప్రసాద్, కందుకూరి రాజు, బడుగు రవికుమార్, ఎమ్ ఏ రషీద్, రచ్చ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి రావాలి

**చిట్యాల, మార్చ్ 11, ప్రభాతవార్త** కొండూరు ఏం ఎల్ ఏ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్గా బాధ్యతలు స్వీకరిస్తున్నారని, గాంధీ భవన్ లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కార్యక్రమానికి నల్లగొండ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి పిలుపునిచ్చారు.



## అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల ఆందోళన

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 11

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బీటెక్ విద్యార్థులు ఫీజుల పెంపు అంశంపై ఆందోళనకు దిగారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుతో పాటు అదనంగా రూ.5000 వసూలు చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. ఈ అదనపు ఫీజులు ఎందుకు వసూలు చేస్తున్నారో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై యూనివర్సిటీ అధికారులను ప్రశ్నించినప్పటికీ సరైన వివరణ ఇవ్వకుండా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించి అదనంగా వసూలు చేసిన ఫీజులను రద్దు చేయాలని, విద్యార్థులపై ఆర్థిక భారం మోపకూడదని వారు డిమాండ్ చేశారు. ఈ అంశంపై యూనివర్సిటీ అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు కల్పించాలి

చిట్యాల, మార్చి 11, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరైన వసతులు కల్పించాలని చిట్యాల మున్సిపల్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు . సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బ్రహ్మాచారి కి రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు కోమటిరెడ్డి రాం రెడ్డి, కార్యదర్శి జిట్ట బొందయ్య మాట్లాడుతూ చిట్యాల పరిధిలో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసుకునేందుకు సరైన స్థలం కల్పించాలని, 40 కేజీల బస్తా తూకం అమలు చేయాలని, మామూలు వసూళ్లు నిలిపివేయాలని కోరారు. అలాగే కేంద్రం వద్ద టెంట్, మంచినీటి సౌకర్యం, లైటింగ్, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తార్పాల్ పట్టాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్, ఎల్ల మల్లేశం, రేముడాల యాదయ్య, వరకాంతం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యం........



**. కోదాడ, మార్చి 10, ప్రభాతవార్త:**

స్థాని కకె .ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణమును, కళావేదికను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ నెల వరకు ప్రభుత్వం కార్యాచరణను ఇచ్చిందని అందులో భాగంగా ప్రాంగణాన్ని శుభ్రం చేశామని, పరిశుభ్రత ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు కార్యాచరణ ప్రణాళికను ఇచ్చిందని తదనుగుణంగా ముందుకెళ్తామన్నారు. తెలుగు లెక్చరర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా కళాశాలలోని వివిధ తరగతి గదులను, ప్రయోగశాలలను, గ్రంథాలయాన్ని, ఆఫీస్ కార్యాలయాన్ని, స్టాఫ్ రూమ్, ఎన్.ఎస్.ఎస్. గదిని, వివిధ రికార్డ్స్ ను శుభ్రపరచుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కళాశాల విద్యార్థుల సంఖ్యను పెంచడానికి గ్రామాలను సందర్శించి, ఉన్నత పాఠశాలలను సందర్శించి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. యాదగిరి, వి. బల భీమరావు,ఆర్. రమేష్, జి. వెంకన్న, కె. రామరాజు, జి .రవి కిరణ్ , కె .సతీష్, పి.తిరుమల, ఎస్.కె ముస్తఫా, జె.తిరుపతయ్య, కె.శాంతయ్య, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శబరిమల అయ్యప్ప ఆలయాలు అన్నదానం



**అనంతగిరి మార్చి 11 ప్రభాత వార్త:**

తెలంగాణ శబరిమల అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాద వితరణ బుధవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించాలని ప్రతి బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి వాసు అన్నారు. హాలో భాగంగా కోదాడకు చెందిన చలిగంటి రామారావు ప్రమీల దంపతులు అన్న ప్రసాద వితరణ దాతలుగా వ్యవహరించారన్నారు.సుమారు 50 మంది భక్తులు ఈ కార్యక్రమంలోని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అ.బా.అ.దీ.ప్ర సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ,సభ్యులు పందిరి వీరయ్య,మహా లక్ష్మయ్య,గజని ప్రసాద్,ముత్తినేని కోటేశ్వరరావు,ఐతబోయిన వెంకటేశ్వరరావు,పి నరసింహారావు,కుక్కలకు గోపాలకృష్ణ,ఒరుగంటి రమేష్,దండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త:**

అశ్వరావుపేట పట్టణంలోని ఖమ్మం రోడ్ లో ఉన్న పలు రెస్టారెంట్లను మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ల నిర్వహకులు పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తిరిగి ఉపయోగించి వినియోగదారులకు విక్రయించరాదని అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిపిఎస్ వి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చర్యలు చేపట్టండి - సెంట్రల్ టీం సభ్యుడు సందీప్ సింగ్



**నర్మెట, మార్చి 11 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాలని కేంద్ర పంచాయతి సీనియర్ కన్సల్టెంట్ సందీప్ సింగ్ అన్నారు. ఉత్తమ పంచాయతీ ఎంపికలో భాగంగా కన్నబోయిన గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించిన ఆయన పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో 2023-24 వార్షిక సంవత్సరం రికార్డులను పరిశీలించే పలుసూచనలు చేశారు. ఆయన వెంట ఎస్పిఎన్ ఈ పంచాయతీ సివి ఆర్ రాజయ్య, జెడ్పి సూపర్ ఇంటెండెంట్ ఉమా మహేశ్వర్, సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ మధు, ఇన్చార్జి ఎంపిడిఓ వెంకట మల్లికార్జున్, కార్యదర్శి విద్యాసాగర్, ఆర్ఐ సింగారపు సాయిబాబా, జిపిఓ, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది బీజేపీ ప్రభుత్వమే



**నర్మెట, మార్చి 11 ప్రభాతవార్త :**

తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, ప్రత్యామ్నాయం మరొకటి లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అన్నారు. నర్మెట మండలకేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్లో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రపంచంలోనే భారత దేశం మూడవ స్థానంలో నిలుపుచున్నదని, ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికల వాగ్దానం తుంగలో తొక్కిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని రాష్ట్రంలో కాషాయ జెండా రెపరెపలాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రమేష్, జిల్లా కార్యదర్శి మండల ప్రవరి శివరాజ్ యాదవ్, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, మండల మాజీ అధ్యక్షుడు రంగు మురళి, ఉపాధ్యక్షుడు మెతుకు సిద్ధులు, నాయకులు నరేష్, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త**

:మండలం లోని కరివిరాల గ్రామంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల , జూనియర్ కళాశాల లో చదువుతున్న 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల ఒత్తిళ్ల మానసిక సమస్యలు అధిగమించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా మానసిక ప్రశాంతతో దృఢమైన ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలని కౌమార దశలో వచ్చే వివిధ రకాల మానసిక సంఘర్షణలను అధిగమించటంలో స్నేహితులు పుస్తక పఠనం ధ్యానం యోగా వంటి మానసిక ఉల్లాసాన్ని ఇచ్చేటువంటి వివిధ రకాల అంశాలపై దృష్టి సారించాలని తద్వారా మానసిక ప్రశాంతత తో పాటు మంచి ఆరోగ్యం కూడా పొందవచ్చు అని వారు సూచన చేస్తూ అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి యం అండ్ హెచ్ ఓ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ నజియా తబస్సుం డాక్టర్ ఎం స్రవంతి , సైక్రియాటిస్ట్ అండ్ మెడికల్ ఆఫీసర్ మండల విద్యాధికారి వనం సత్యనారాయణ కళాశాల పాఠశాలల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**బచ్చన్నపేట, మార్చి 11 ప్రభాతవార్త :**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని కొడవటూరు సర్పంచ్ నీల కవిత మురళి, గుడాల చారిటబుల్‌ట్రస్ట్ రాష్ట్ర ప్రతినిధి సంతోష్, ప్రముఖ గైనకాలజిస్ట్ దయాల్ అన్నారు. బుధవారం జడ్పీహెచ్ఎస్ కొడవటూరు పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు నరసింహస్వామి అధ్యక్షత వహించగా గ్రామసర్పంచ్ నీల కవిత మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో స్కూల్ టాపర్‌కి రూ.2వేలు, మండల టాపర్‌కు రూ.5వేలు, జిల్లా టాపర్‌కి రూ.10వేల నగదు ప్రోత్సాహాన్ని ప్రకటించారు. గుడాల చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రతినిధి సంతోష్, ప్రముఖ గైనకాలజిస్ట్ దయాల్ ఈ సమావేశానికి విచ్చేసి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్‌తో పాటు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందచేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను బహుకరించారు. కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ కొత్తపల్లి అంజమ్మ, ఉపాధ్యాయులు యాదగిరి, కిషన్, మహమ్మద్ అంకుషావలి, రఘుమూర్తి, ప్రభాకర్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

### - పడమటికేశపురంలో పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ..:

మండలంలోని పడమటికేశపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు తాండ్ర అఖిలేష్ రెడ్డి, గర్నపెల్లి వేణు కలిసి పరీక్ష ప్యాడ్‌లను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయ బృందం అరుగొండ సాయిరాం, గంగరబోయిన నవీన్, ఈరమైన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళ మృతి

**చిల్పూర్, మార్చి 11 ప్రభాతవార్త :**



బైక్‌ను లారీ ఢీకొన్న సంఘటనలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం నెలకొంది. సంఘటనకు సంబంధించిన చిల్పూర్ ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. దేవరుప్పుల మండలం పడమటితండాకు చెందిన గుగులోతు దాసు కమలమ్మ దంపతులు టీఎస్ 27 0903నంబరు గల పల్సర్ బైక్‌పై కాజీపేటకు వెళ్లుతుండగా కరుణాపురం హైవేపై అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చిన టీఎస్ 07 యుఎన్ 0909నంబరు గల లారీ పల్సర్ బైక్‌ను ఢీకొంది. ఈసంఘటనలో కమలమ్మకు తీవ్రగాయలు కాగా, చికిత్సనిమిత్తం ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందినట్లు డ్యూటీ డాక్టర్లు తెలిపారన్నారు. సంఘటనకు సంబంధించి మృతురాలు కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు నల్గొండ జిల్లా నెర్మటకు చెందిన లారీ డ్రైవర్ బోయపల్లి వెంకన్నపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

---

